ప్రజాశక్తి

శనివారం 8 జులై 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా




బిల్లు...గోల్లు

- నెలనెలా పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలు
- జులై బిల్లులోనూ సర్దుబాటు భారం
- ఖంగుతింటున్న వినియోగదారులు

ప్రజాశక్తి - విజయవాడ : వేసవి తీవ్రత వలన గత నెల విద్యుత్ బిల్లులు పెరిగాయని, ఈ నెలలోనైనా బిల్లులు తగ్గుతాయని కొందరు వినియోగదారులు ఆశించారు. కానీ జులై బిల్లులలో కూడా మూడు రకాల సర్దుబాటు చార్జీలు రావడంతో వారు ఖంగుతింటున్నారు. ప్రభుత్వం తమను మోసగించి దొడ్డి దారిన భారాలు వేస్తోందని ఆగ్రహిస్తున్నారు. 2014-19 వరకు వినియోగించుకున్న విద్యుత్‌కు వరుసగా 12వ నెల యూనిట్‌కు 20 పైసల చొప్పున సర్దుబాటు ఛార్జీలు ఈనెల కూడా కొనసాగించారు. మరో 24 నెలలపాటు ఇవి కొనసాగనున్నాయి. 2021 జూన్‌లో వినియోగించుకున్న విద్యుత్తుకు మరో 20 పైసల చొప్పున ఈ నెలలోనూ సర్దుబాటు ఛార్జీలు మోపారు. 2023 మేలో వినియోగించుకున్న విద్యుత్‌కు 40 పైసల చొప్పున అదనంగా సర్దుబాటు ఛార్జీ విధించారు. రాష్ట్రంలో మొత్తం రూ.6 వేల కోట్లకుపైగా సర్దుబాటు, ట్రూఅప్ ఛార్జీల రూపంలో భారం మోపింది. గతంలో వినియోగించుకున్న విద్యుత్‌కు ఇప్పుడు యూనిట్‌కు 80 పైసల చొప్పున వసూలు చేయడం దారుణం. ఈ భారం సామాన్యుల పైన, అద్దెదారులపైనా అధికంగా (మిగతా 6లో)

విజయవాడ అజిత్ సింగ్‌నగర్‌కు చెందిన చిరు వ్యాపారి ఉమామహేశ్వరరావుకు బిల్లు

సర్వీసు నెంబరు : 6425108103465
వినియోగించిన యూనిట్లు : 54
విద్యుత్ ఛార్జీలు : రూ.237
స్థిర ఛార్జీలు : రూ.75
కస్టమర్ ఛార్జీ : రూ.30
విద్యుత్ సుంకం : రూ.64
2014-19 ట్రూ అప్ ఛార్జీలు : రూ.12.47
2021 సర్దుబాటు ఛార్జీలు : రూ.6.24
2023 మే సర్దుబాటు ఛార్జీలు : రూ.24.40
మొత్తంగా సర్దుబాటు ఛార్జీలు : రూ.93.11
మొత్తం బిల్లు : రూ.452
అసలు బిల్లుపై అదనపు చార్జీలు : రూ.215
ఇవి బిల్లుపై అదనపు భారం : 90 శాతం
బిల్లుపై సర్దుబాటు ఛార్జీలు అదనం : 40 శాతం
సగటున విద్యుత్ ఛార్జి : రూ.4.38
అదనపు ఛార్జీలతో కలిపి సగటున ఛార్జి : రూ.8.37





బిల్లులు పరిశీలిస్తున్న బాబూరావు తదితరులు

భారాలపై పునరాలోచించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : ప్రజలపై సర్దుబాటు ఛార్జీల పేరుతో మోపిన విద్యుత్ భారాలపై ప్రభుత్వం పునరాలోచించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు కోరారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో సిపిఎం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు విద్యుత్ బిల్లులను నాయకులకు చూపి తమ గోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ విద్యుత్ భారాలకు కేంద్ర, రాష్ట్ర (మిగతా 6లో)



గాలిలోకి బెలూన్లు ఎగురవేస్తున్న వాసిరెడ్డి పద్మ, సరిత తదితరులు

మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

"ఉమెన్ డిగ్నిటీ డే" ప్రారంభోత్సవంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సమాజంలో, సోషల్ మీడియాలో మహిళలపై నీచమైన దాడి చేసేవారిని ఉపేక్షించవద్దని, అటువంటి వారిని వేలెత్తి చూపాలని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ కోరారు. నగరంలోని మేరీస్ స్టెల్లా కళాశాలలో శుక్రవారం "ఉమెన్ డిగ్నిటీ డే"ను ఆమె ప్రారంభించారు. ప్రతి శుక్రవారం ఈకార్యక్రమం కొనసాగించడానికి అందరూ చేయిచేయి కలపాలని పిలుపునిచ్చారు. సిఐడి ఎస్‌పి సరిత, స్టెల్లా కళాశాల ప్రిన్సిపాల్ జసింత, ఆర్.సూయజ్, మానవీ ట్రస్ట్ మేఘన, విద్యార్థినులతో కలిసి మహిళా గౌరవానికి సూచికంగా పింక్ బెలూన్లను గాలిలోకి వదిలి డిగ్నిటీ డేను వాసిరెడ్డి పద్మ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా (మిగతా 6లో)



మత్స్యకారులకు మిషనరీ అందిస్తున్న కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

సాంకేతిక పరిజ్ఞానంతో

మత్స్య ఉత్పత్తి పెంపు

కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : 'భారతదేశానికి సంబంధించిన అపార సముద్ర తీరం మత్స్య రంగ ఉత్పత్తుల వద్ధికి దోహదం చేస్తోంది, సముద్ర తీరంలో మత్స్యకారులకు, చేపలు వేటకు వెళ్ళే బోటు యజమానులకు ఎదురయ్యే సవాళ్ళను ఆధునిక సమాచార సాంకేతిక వ్యవస్థల ద్వారా అధిగమించి సముద్ర ఉత్పత్తులను భారీగా పెంచుకోవచ్చు.' అని కేంద్ర భూ విజ్ఞాన శాస్త్ర మంత్రిత్వ శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఆజాదీ కా అమత్ మహెూత్సవాల్లో భాగంగా సముద్ర సమాచార వ్యవస్థల భారత జాతీయ కేంద్రం ఆధ్వర్యంలో సముద్ర సమాచారం, సలహా సేవలపై మచిలీపట్నంలోని రెవెన్యూ కల్యాణ మండపంలో మత్స్యకారులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 10 మంది బోటు యజమానులకు కేంద్ర సంస్థ సరఫరా చేసిన జెమిని డివైజ్ పరికరాలను మంత్రి అందించారు. కేంద్ర మంత్రి ఇంకాయిస్ సముద్ర సమాచార వ్యవస్థ లో వినియోగించే పరికరాల ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశీయంగా అభివద్ధి చేసిన సాంకేతికత ద్వారా సముద్ర సమాచారం, సలహా సేవలు అందజేయడం ఆత్మ నిర్భర్ భారత్ (భారతదేశ స్వావలంబన)కు ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓ షన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఇన్కాఇస్) పరిశోధనా సంస్థలు, విద్యా కేంద్రాలు, విద్యార్థులు, సముద్ర పరిశోధకులు, నౌకా పరిశ్రమ, చమురు సహజవాయువు పరిశ్రమ, భారత నావికా దళం, కోస్ట్ గార్డ్‌లకు స్మార్ట్ ఫోన్ లకు ఇన్కయిస్ నేరుగా సమాచారాన్ని చేరవేస్తోందన్నారు. అజాదీగా అమృతోత్సవ్‌లో భాగంగా ఎంతో ప్రయోజనకరమైన ఇన్‌కాయిస్ కార్యకలాపాలను సముద్ర సంబంధిత సమాచారాన్ని (మిగతా 6లో)

శ్రమ దోపిడీలో

ఆర్‌టిసి పారిశుధ్య కార్మికులు

కాంట్రాక్టర్లదే ఇష్టారాజ్యం
ఆప్కాస్‌లో చేర్చని ఉన్నతాధికారులు



ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక పండిట్‌నెహ్రూ బస్‌స్టేషన్‌లోని మహిళా పారిశుధ్య కార్మికులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారు. వేతనాల్లో కోత దగ్గర నుంచి పని భారం, ఆప్కాస్‌లో చేర్చకపోవడం వంటి సమస్యలను కార్మికులు ఎదుర్కొంటున్నారు. పిఎన్ బస్‌స్టేషన్లో స్వీపింగ్, క్లీనింగ్ కోసం 114 మంది మహిళా కార్మికులు పని చేస్తున్నారు. ఎరైవల్ బ్లాక్, డిపార్చర్ బ్లాక్, బయట ప్రాంగణం తదితర ప్రాంతాలను నిత్యం స్వీపింగ్ చేస్తూ బస్‌స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచే విధులను వారికి అప్పగించారు. అయితే ఎపిఎస్‌ఆర్‌టిసిని విలీనం చేసిన రాష్ట్ర ప్రభుత్వం...దశాబ్దాల తరబడి ఆర్టీసీ బస్‌స్టేషన్లో కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులను మాత్రం ఆప్కాస్‌లో చేర్చడానికి ఆర్టీసి ఉన్నతాధికారులు విముఖత చూపుతున్నట్లు తెలిసింది. ఆర్టీసిలో పనిచేసే పారిశుధ్య కార్మికులను కూడా ఆప్కాస్‌లో చేర్చాలని ఇటీవల ప్రభుత్వం జీఓ కూడా విడుదల చేసింది. కానీ సంబంధిత ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నట్లు తెలిసింది. కార్మికులను ఆప్కాస్‌లో చేరిస్తే వారికి ఒక్కొక్కరికి నెలకు తప్పనిసరిగా రూ.13 వేల చొప్పున ఇవాల్సి ఉంటుంది. కానీ వారిని కాంట్రాక్టర్ల దయాదక్షిణ్యాలపై వదిలేశారు. దీంతో వారికి కేవలం నెలకు రూ.9500 వేతనం మాత్రమే అందుతోంది. ఈ వేతనం కూడా పూర్తి స్థాయిలో ఇవ్వని పరిస్థితి నెలకొంది. తమను ఆర్‌టిసి ఉన్నతాధికారులు తీవ్ర అన్యాయానికి గురిచేస్తున్నట్లు కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆప్కాస్‌లో తమను చేర్చని విషయాన్ని ఇటీవల కొద్దికాలం ఆర్‌టిసి ఇచ్చార్జి ఎమ్‌డి బాధ్యతలు చూసిన హెల్త్ విభాగం స్పెషల్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు దృష్టికి ఆర్‌టిసి పారిశుధ్య కార్మికులు తీసుకెళ్లగా, వారిని సత్వరమే ఆప్కాస్‌లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. అయితే ఆ తర్వాత ఆయన ఇక్కడ నుంచి వెళ్లిపోవడంతో కార్మికుల సమస్య అలాగే ఉండిపోయింది. దీనిపై ఏ ఒక్క అధికారీ కనీసం మాట్లాడే పరిస్థితి లేకుండా పోయింది. అతి తక్కువ (మిగతా 6లో)

తిరువూరుకు చేరిన టిడిపి బస్సుయాత్ర

ప్రజాశక్తి-తిరువూరు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జాతీయ, రాష్ట్ర సంపదకు సృష్టికర్తని, ఆయన పాలనలో రాష్ట్రం ఎంతో ఆర్థికాభివద్ధి చెందిందని, తిరిగి అయన పాలనకోసం అన్నివర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారని టిడిపి విజయవాడ పార్లమెంట్ నియజకవర్గ అధ్యక్షులు నెట్టెం రఘురాం, మాజీ మంత్రి దేవినేని ఉమామ హేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సుయాత్ర తిరువూరు నియోజకవర్గంలో శుక్రవారం గంపలగూడం మండలంలో ముగించుకుని సాయంత్రం తిరువూరు పట్టణం చేరుకుంది. ముందుగా పి.టి.కొత్తూరులో టిడిపి ప్రభుత్వంలో నిర్మంచి అసంపూర్తిగా నిలిచిపోయిన టిట్కో ఇళ్లను, జగనన్న కాలనీలను రఘురామ్, ఉమాలు నియోజక వర్గ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం తిరువూరు బోసుబొమ్మ సెంటర్ లో టిడిపి పట్టణ అధ్య క్షులు బొమ్మ సాని ఉమా అద్యక్షతన జరిగిన బహింగస భలో దేవినేని, నెట్టం మాట్లాడుతూ వైసిపి పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బంది పడు తున్నారని, రాష్ట్రం అభివృద్ధిలో మరో వందే ళ్లు వెనుకపట్టు పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలు కావని, అవి జగనన్న మురికి కూపాలని రఘురామ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నియజకవర్గ ఇన్ ఛార్జ్ శావల దేవదత్తు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్, సీనియర్ నాయకులు సుంకర కష్ణమోహన్ రావు, తాళ్లూరి రామారావు, మాజీ చైర్ పర్సన్ మరకాల కష్ణకుమారి, మాజీ ఎంపిపిలు గద్దె వెంకటేశ్వరరావు, వాసం.మునియ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నెట్టెం రఘురాం

తెలుగుతమ్ముళ్ల మధ్య భగ్గుమన్న విబేధాలు

తిరువూరు నియోజకవర్గంలో శనివారం టిడిపి ప్రాంభించిన భవిష్యత్తుకి గ్యారెంటీ చైతన్య బస్సు యాత్రలో తమ్ముళ్ల మధ్య వర్గ విబేధాలు బగ్గుమన్నాయి. యాత్ర చేప ట్టిన మాజీ మంత్రులు దేవినేని ఉమామహే శ్వరరావు, కొల్లు రవీంద్ర, ఎన్టీఆర్ జిల్లా టిడి పి అధ్యక్షులు నెట్టం రఘురామ్ లు గంపల గూడెం మండలం నుండి యాత్రను ప్రారం భించారు. తోటమాలలో జరిగిన బహిరంగ సభలో ఉమా, రఘురామ్ లు తిరువూరు నియోజవర్గ టిడిపి అభ్యర్థి శావల దేవదత్తు పేరును ప్రకటించారు. దీనితో దత్తు వ్యతి రేక వర్గీయులు బగ్గుమన్నారు. తిరువూరు మండలం చింతలపాడులో ఏర్పాటు చేసిన భోజనాలు వద్ద దత్తు పేరును ప్రకటించటం ఏమిటని, అయన అభ్యర్థి ఎలా అవుతారని తిరువూరుకు చెందిన కొంతమంది పార్టీ కార్యకర్తలు నాయకులను ప్రశ్నించారు. అక్కడే ఉన్న దత్తు వర్గం వారిపై మండి పడ్డారు. దీనితో ఇరువర్గాల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసు కోవటంతో మాజీ ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, తదితర నాయకులు జోక్యం చేసుకుని ఇరువురిని శాంతిప చేశారు. ఈవిభేదాలు కారణంగానే బస్సు యాత్ర తిరువూరు పట్టణంలో నామ మాత్రంగానే జరిగింది. బోసుబొమ్మ సెంటర్ లో జరిగిన బహిరంగ సభలో 200 మంది కార్యకర్తలు కూడా లేకపోవటం విభేదాలకు ప్రధానకారణం.



రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండల పరిధిలోని ముక్త్యాల గ్రామ సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. దొండపాడు నుండి జగ్గయ్యపేట కు వస్తున్న ద్విచక్ర వాహనం స్తంభాన్ని ఢీకొట్టడంతో బూదవాడ గ్రామానికి చెందిన భూక్య సాంబశివరావు (32) అక్కడికక్కడే మృతిచెందాడు. మరో యువకుడు సాయిని మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



మాట్లాడుతున్న సిపి కాంతిరాణా టాటా

ధర్మవరం వస్త్ర వ్యాపారులపై దాడి కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-విజయవాడ : ధర్మవరం వస్త్ర వ్యాపారులను దాడి చేసిన ఘటనలో నిందితులను పటమట పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల అరెస్ట్ వివరాలను నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా మీడియాకు వెల్లడించారు. సత్యసాయి జిల్లా ధర్మవరంనకు చెందిన బాధిత వ్యాపారి ధర్మవరంలో వస్త్ర వ్యాపారం నిర్వహిస్తుంటాడు. ఇతను విజయవాడ పటమటలోని ఆలయ సిల్క్స్ ఓనర్ అవినాష్ గుప్తాకు వ్యాపారికి రెండు దఫాలుగా రూ.2.34 లక్షల వస్త్రాలు పంపించాడు. వీటికి సంబంధించిన డబ్బులకు అవినాష్ గుప్తా చెక్‌లను రాసివ్వగా, వాటిని బ్యాంక్‌లో వేయగా, ఆ అకౌంట్‌లు క్లోజ్ చేసినట్లు తెలిసింది. దీనిపై బాధితుడు అవినాష్ గుప్తాకు ఫోన్ చేసి అడగగా, అతను వాయిదా వేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో గత నెల 2న ఫిర్యాది మరో వస్త్ర వ్యాపారి తన మిత్రుడు కోటం ఆనంద్‌తో కలిసి ధర్మవరం నుంచి విజయవాడ వచ్చారు. పటమటలోని ఆలయ సిల్క్స్ షాప్ కు వెళ్ళి ఓనర్ అవినాష్ గుప్తాను కలిసి డబ్బులు అడిగారు. దీనిపై ఆలయ సిల్క్స్ ఓనర్ అవినాష్ గుప్తా తన సిబ్బందితో కలిసి ఫిర్యాదిని, ఫిర్యాది మిత్రుడిని చేతులతో , ప్లాస్టిక్ పైపుతో కొట్టి, వారి బట్టలు తీయించి, వారి వద్ద వున్న ఫోన్‌లను, బంగారపు వస్తువులను లాక్కున్నారు. సుమారు నాలుగు గంటల పాటు షాప్‌లో బంధించి వీడియో తీశారు. ఈ ఘటనపై బయట ఎవరికైనా చెప్పినట్లయితే, బాధిత వస్త్ర వ్యాపారి, అతని మిత్రుడిని చంపి ,వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తాము నిందితుడు బెదిరించారు. దీనిపై బయపడిన బాధితులు ఎక్కడా ఫిర్యాదు చేయకుండా ధర్మవరం వెళ్లిపోయారు. ఈ సంఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ఫిర్యాది తమపై దాడి చేసిన వారిపై తగు చర్య తీసుకోవాలని శుక్రవారం (ఈనెల7న) పటమట పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీనిపై పటమట పోలీస్టేషన్ సిఐ కాశీవిశ్వనాధ్ రంగంలోకి దిగి నిందితుల కోసం గాలించగా గొడవర్తి అవినాష్ గుప్తా, సూపర్ వైజర్ చీవెళ్లనాగేశ్వ రరావును అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు సి.పి వివరించారు.

గంజాయి కేసులో ఐదుగురు అరెస్ట్

- 3.4 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-విజయవాడ : గంజాయి కల్గి ఉన్నారనే కేసులోని నిందితులను గవర్నర్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వివరాలను సౌత్ ఎసిపి డాక్టర్ బి రవికిరణ్ శుక్రవారం స్టేషన్‌లో విలేకరులకు వివరించారు.ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద ఉన్న 3.4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని, నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎసిపి వివరించారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం క్రిస్టియన్‌పేటకు చెందిన మేడికొండ నితిన్‌రాజ్, ఇదే గ్రామానికి చెందిన గుత్తి ప్రవీణ్, విజయవాడ భవానీపురం ఊర్మిళా నగర్‌కుచెందిన మాచర్ల గుణశివశంకర్, ఇదే గ్రామానికి చెందిన వల్లభాపురం కార్తిక్, గొల్లపూడికి చెందిన బోడ సందేష్‌లను పోలీసులు గురువారం అరెస్ట్ చేసి, కేసును నమోదు చేసి, వారి వద్దనుంచి 3.4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకునట్లు ఎసిజి డాక్టర్ రవికిరణ్ తెలిపారు.

ప్రభుత్వ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి- నందిగామ : ప్రభుత్వ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు నందిగామ ఎంఎల్ఎ మ్నెండితోక జగన్ మోహన్ రావు సూచించారు. నందిగామ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాల యంలో నియోజకవర్గ వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలు, వైయస్ఆర్ ఆరోగ్య కేంద్రాలు, గ్రామ సచివాలయ భవనాల నిర్మాణాలపై పంచాయతీరాజ్ అధికారులు, కాంట్రాక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు, అన్ని రకాల సేవలు గ్రామాల్లో ప్రజలు ముందుకు తేవాలనే లక్ష్యంతో చేపట్టిన ప్రభుత్వ భవనాల నిర్మాణాలు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఇప్పటికే నియోజకవర్గంలోని 60 శాతం పైబడి గ్రామాల్లో రైతు భరోసా కేంద్ర భవనాలు, గ్రామ సచివాలయ భవనాలు, వైయస్సార్ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రజలకు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా చేపట్టిన ప్రభుత్వ భవనాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఆగస్టు 15 లోపు భవనాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్లు కూడా ప్రభుత్వ లక్ష్యాలను దష్టిలో ఉంచుకొని నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, ఎంపీపీలు మలక్ బషీర్, అరిగెల సుందరమ్మ, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి అక్కినేని వెంకటేశ్వరరావు, నందిగామ డివిజన్ డిప్యూటీ ఇంజనీర్ శ్రీనివాస్, సర్పంచ్ రవి కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహాచార్యులు మృతికి సంతాపం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : భగవద్ రామానుజ గోష్టి వ్యవస్థాపకులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త తట్టా లక్ష్మీనరసింహాచార్యులు (టిఎల్ఎన్ ఆచార్యులు) శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను, మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ వేరువేరుగా ఆయన స్వగహానికి వెళ్లి వారి భౌతికకాయాన్నికి సందర్శించి ఘన నివాళులర్పించారు. తన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వార్డు కౌన్సిలర్లు కంచేటి గీతారాణి, సంగెపు బుజ్జిబాబు, కొల్లి మార్షల్ స్టాలిన్, కరణం నరసింహారావు, కటికల అనిల్, యడ్లపల్లి రాంబాబు, నెల్లూరి శ్రీనివాసరావు, కొర్రకూటి సైదులు, నలజాల రాము, కర్నాటి వెంకటేశ్వరరావు, తాండవ కష్ణ, తదితరులు కూడా నివాళు లర్పించారు.

యువగళం పాదయాత్రకు వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి కంచికచర్ల : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు నందిగామ నియోజకవర్గం నుండి తెలుగు తమ్ముళ్ల సంఘీభావం తెలిపేందుకు తరలివెళ్లారు. లోకేష్ చేపట్టిన పాదయాత్ర నెల్లూరు లో కొనసాగుతున్న విషయం తెలిసిందే. శుక్రవారం నందిగామ నియోజకవర్గం నుండి ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్థానిక బైపాస్ రోడ్డు వద్ద జెండా ఊపి వాహనాల ర్యాలీ ని ప్రారంభించారు. . ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కోగంటి బాబు నందిగామ ఏఎంసీ మాజీ చైర్మన్ కోట వీరబాబు చందర్ల పాడు మాజీ జడ్పీటీసీ వాసిరెడ్డిప్రసాదరావు నాయకులు కొండ్రగుంట శ్రీనివాసరావు మేకల సుధాకర్ కే ప్రవీణ దారెల్లి బుజ్జి గుర్రం రామకష్ణ మోర కొండ ఏడుకొండలు ఎండి అల్లి పాష మాగంటి బాబు మాగంటి చిన్న పుల్లారావు గుత్తా ఓంకార్ గుదే నరేష్ రాజ్ కుమార్ కుక్కల శ్రీనివాసరావు రెడ్డి రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైన్ రంగాలకు ప్రాధాన్యత

- రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్, సెంట్రల్ ఎంఎల్ఎ మల్లాది విష్ణు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైన్ రంగాలకు ప్రాధాన్యత పెరుగుతూ వస్తోందని రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ అమరావతి రీజినల్ సెంటర్, అకార్ ఇన్ఫో మీడియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో, నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ లో ఐఐఐడీ డిజైన్ కాన్ఫ్లుయెన్స్ అండ్ షోకేస్ ను శుక్రవారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆనంతరం మల్లాది విష్ణు మీడియాతో మాట్లాడుతూ.. ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైనింగ్, బిల్డింగ్ మెటీరియల్ కు సంబం ధించిన మెగా ఈవెంట్ ను నగరంలో నిర్వహించడం హర్షణీయమన్నారు. ఆయా రంగాల్లో చోటుచేసుకున్న నవీన ఆవిష్కరణలను స్థానికులకు అందుబాటులోకి తీసుకువచ్చిన నిర్వాహకులను విష్ణు అభినందించారు. అనంతరం ఐఐఐడీ అధ్యక్షుడిగా ఎన్నికైన జిగ్నేష్ మోదీ మాట్లాడుతూ మూడు రోజులు నిర్వహించే ఈ ఎగ్జిబిషన్ ద్వారా ఈ ఎగ్జిబిషన్ లో ఏకకా లంలో డిజైన్ షోకేస్, స్టూడెంట్ వర్క్‌షాప్‌లను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. భారతదేశంలోని లెజెండరీ ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు డిజైన్ చర్చలు, ప్యానెల్ చర్చలను నిర్వహిస్తారని చెప్పారు. ఐఐఐడీ అమరావతి సెంటర్ చైర్ పర్సన్, ఈవెంట్ కన్వీనర్ బాలార్క థెర్లీ మీడియాతో మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ లో అంతర్దష్టితో కూడిన చర్చలు జరుగుతాయని, డిజైనర్లు, విద్యార్థులు, ఎగ్జిబిటర్లకు ఈ ఎగ్జిబిషన్ అనువైన వేదికను సష్టిస్తుందని థెర్లీ అన్నారు. అకార్ ఇన్ఫో మీడియా మేనేజింగ్ డైరెక్టర్ కమల్ ఖోఖానీ ఈ వినూత్నమైన, ప్రీమియర్ ఎగ్జిబిషన్‌కు హోస్ట్ గా వ్యవహరించారు. డిజైన్ సంగమం ప్రదర్శన, రాష్ట్ర సంస్కతిని ప్రతిబింబిస్తూ హస్తకళలు, చేతివత్తుల ప్రదర్శనలు ఈవెంట్ లో ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. ఐఐఐడీ డిజైన్ కాన్ఫ్లుయెన్స్ అండ్ షోకేస్ ప్రారంభోత్సవంలో బీఎన్ఐ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జై దేశాయ్, ఐఐఎ, బీఎన్ఐ, క్రిడాయ్, నేరేడ్కో, ఇస్రా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. సుమారు 30కి పైగా కంపెనీలు వారి ఉత్పత్తులు, సాంకేతికతలను ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు అందరూ ఆహ్వానితులేనని, ప్రవేశం ఉచితమని నిర్వాహకులు తెలియజేశారు.



బందరు మేయర్‌గా వెంకటేశ్వరమ్మ?

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

నగరపాలక సంస్థ నూతన మేయరుగా చిటికిన వెంకటేశ్వరమ్మ పేరు దాదాపుగా ఖరారైనట్లుగా సమాచారం. ఈ నెల 17న ఆమె ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. మచిలీపట్నం నగరపాలక సంస్థ పాలకవర్గం కొలువు తీరి ఈనెల 17 నాటికి రెండేళ్లు పూర్తయి మరో 4 నెలలు అవుతోంది. ఇప్పటివరకు నగర మేయర్ పీఠం ఎవరిదన్న ఉత్కంఠ అందరిలో నెలకొంది. పార్లమెంట్, అసెంబ్లీకి ముందస్తు ఎన్నికల ఊహాగానాల నేపథ్యంలో మేయర్ ఎవరన్న నిర్ణయం నాయకుడు తొందరగా తీసుకున్నట్లు సమాచారం. మచిలీపట్నం నగరపాలక సంస్థగా ఏర్పడి కొలువు తీరిన తర్వాత మేయర్, డిప్యూటీ మేయర్ల పదవీకాలం రెండేళ్ళకేనని, తర్వాత మూడేళ్లు మరో ముగ్గురు ఆ పదవులను అలంకరిస్తారని ఆనాడే మంత్రిగా ఉన్న స్థానిక ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) నిర్ణయించి వైకాపా కార్పోరేటర్లకు చెప్పారన్న విషయం విధితమే. కాగా తొలి రెండేళ్ల కాలంలో మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లుగా కవిత, లంకా సూరిబాబు పేర్లను ప్రకటించారు. తర్వాత మూడేళ్ళ కాలానికి మేయర్ అభ్యర్థినిగా చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ అభ్యర్థినులుగా శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి పేర్లను ప్రకటించారు. రెండేళ్ల పదవీ కాలం మార్చి 17 తో ముగిసిన నేపథ్యంలో తమ నాయకుడు ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు రాజీనామాలకు సిద్ధమని ప్రస్తుత మేయర్, డిప్యూటీ మేయర్లు చెబుతున్నట్లు సమాచారం. అయితే రెండో డిప్యూటీ మేయర్ పదవి నియామకంపై ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చే క్రమంలో కొన్ని నెలలు ఆలస్యం జరిగింది.



దీంతో డిప్యూటీ మేయర్ ఆలస్యంగా బాధ్యతలు చేపట్టారని, మరో ఆరు నెలలు అవకాశం ఇవ్వాలని డిప్యూటీ మేయర్ లంకా సూరిబాబు కోరుతున్నట్లుగా తెలుస్తోంది. అయితే మేయర్ అభ్యర్థినిగా చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు అభ్యర్థినులుగా శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి పేర్లనే ప్రకటిస్తారని వారే ప్రమాణ స్వీకారాలు చేస్తారని, ఎమ్మెల్యే నాని గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురు చూపులు చూస్తున్నారని వైసిపి శ్రేణులు పేర్కొంటున్నాయి. కాగా కొత్త కొలువు ఎప్పుడో, ప్రమాణ స్వీకారాలు ఎవరూ చేస్తారో వేచి చూడాల్సి ఉంది.

'భవిష్యత్తుకు గ్యారెంటీ' చైతన్య యాత్ర

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో తెలుగుదేశంపార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య యాత్ర శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ప్రజలు పెద్ద మనస్సుతో తెలుగుదేశం పార్టీని, చంద్రబాబునాయుడుని ఆశీర్వదించి అధికారంలో తీసుకురావడానికి సహకరించాలని కోరారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య), నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోపి నాగబాబు, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కునపరెడ్డి పెద్దిరాజులు, కాసగాని శ్రీనివాసరావు, బాసంశెట్టి శ్రీను, శయన సోమయ్య, సర్పంచ్ మొహమ్మద్ రఫీ, ఎన్ ఏ బేగ్, బొర్రా శ్రీను, సిరివెళ్ల శ్రీను, పాలగాని మహేష్, బత్తిన వీరబాబు, పోతుల రాము, మురల నాని, గుంటూరు వెంకటరత్నం,బొర్రా నాగరాజు,కాట్రేడ్డి నాగమురళి,జన్ను ప్రసాద్, గుల్జార్, ఇసుఫ్ బాబు,అంబటి అయ్యప్ప, గంజాల కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగురాలికి ట్రైసైకిల్ అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు

వద్దే బసవరాజ్యం చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తోచిన విధంగా సాయం చేస్తున్నామని మాజీ మంత్రి వద్దే శోభనాద్రీశ్వరరావు అన్నారు. ఉయ్యూరుకు చెందిన వికలాంగ వృద్ధురాలికి వద్దే బసవరాజ్యం చారిటబుల్ ట్రస్టు ద్వారా ట్రై సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా వద్దే మాట్లాడుతూ సమాజంలో ఆపన్నులను ఆదుకోవడం, తోచిన విధంగా సాయం చేయడం బాధ్యతగా భావించాలన్నారు. ట్రస్టు ద్వారా సేవాకార్యక్రమాల్లో పాల్గొంటున్న వద్దే సాయిశోభన్ అభినందనీయుడన్నారు. చింతా కోటేశ్వరరావు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ సీఐ జి శ్రీనివాస్ కుమారుడు సాయి కాంత్ పుష్కర్ పుట్టినరోజు పురస్కరించుకొని శిరిడి సాయి అన్న ప్రసాదం సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులు, వృద్ధులు, అనాథలకు అన్నదానం చేశారు. శుక్రవారం నిర్వహించని కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ దంపతులు చేతుల మీదుగా అనాథలకు అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి అన్న ప్రసాదం సంస్థ నిర్వాహకులు చిట్టా ప్రసాద్ పాల్గొన్నారు

కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

రాహుల్ గాంధీపై కింది కోర్టు ఇచ్చిన అనర్హత తీర్పును సూరత్ సెషన్స్ కోర్టు సమర్థించడంపై స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జి ఎండి దాదా సాహెబ్, పెడన పార్టీ ఇంఛార్జి లింగల సుధాకరరావు, నగర పార్టీ అధ్యక్షులు కొడమంచిలి చంద్రేఖర్, చిలుకోటి ప్రసాద్, సేవాదళ్ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



ప్రజాశక్తి-కలెక్టరేట్,(కృష్ణా), మచిలీపట్నం అర్బన్

ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎపి ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ ఎపి ఎన్ హెచ్ ఎం ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వై ఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్ష చిట్టూరి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్లో దాదాపు 22 వేల మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రజా సంకల్పయాత్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తానని, రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీలు నేటికీ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో వేతన పెంపు, ఇతర సమస్యలపై వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, అస్సాం, హర్యానా, ఒడిశా రాష్ట్రాలలో వలె నేరుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఒకే కేడర్ - ఒకే జీతం అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు ఐచ్చిక, పరస్పర బదిలీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమ కార్యాచరణ అమలులో భాగంగా నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు రమేష్, శివనాగరాజు, రఘు, ప్రసన్న, రాజ్యలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం చర్యలు : సింహాద్రి

ఘంటసాల : ఘంటసాలలోని మహాత్మాగాంధీ జెడ్పీ హైస్కూల్లో అమ్మఒడి పథకానికి సంబంధించిన చెక్కు పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిచ్చిందన్నారు. ఘంటసాల మండలంలో నాడు - నేడు కింద మొదటి విడత 20 పాఠశాలలకు రూ.2.49 కోట్లు, రెండో విడత 8 పాఠశాలలకు రూ.3.20 కోట్లు కేటాయించి పాఠశాలలను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. నాలుగేళ్లలో రూ.15.56 కోట్లు అమ్మఒడి పథకం కింద తల్లుల ఖాతాల్లో జమ అయినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా చదువుకోవాలనే ఉద్దేశ్యంతో సీఎం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఎంఈవో 2 ఎండి.మోమిన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేమూరి రజని కుమారి, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావు, వైస్ ఎంపీపీ మాడెం నాగరాజు, సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, మల్లంపల్లి ఎంపీటీసీ కొలుసు ఝాన్సీలక్ష్మి, పీఏసీఎస్ ఛైర్పర్సన్ వేమూరి రత్నశేఖర్, వైసీపీ నాయకులు పడమటి వీరకుమార్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ లక్ష్మీ నాగశ్రీ, తహసీల్దార్ బి.రామానాయక్, ఎంఈవో -1 ఎన్.శివశంకరరావు, హెచ్‌ఎం ఎం.శ్రీరంగపల్లి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు

ఘనంగా సిటీకేబుల్ 28వ వార్షికోత్సవ వేడుకలు



గుడివాడ : స్థానిక శాంతినగర్‌లోని సిటీ కేబుల్ కార్యాలయంలో శుక్రవారం 28వ వార్షిక మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎఎండి ఈడుపుగంటి అర్జున్‌రావు, సిబ్బందితో కలిసి ఎండి నారాయణప్రసాద్ వార్షికోత్సవ కేక్‌కట్ చేశారు. సిటీ కేబుల్ సంస్థను 28 ఏళ్లు విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన ఎండి నారాయణ ప్రసాద్‌ను అభినందిస్తూ సిబ్బంది, ఆపరేటర్లు పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యాక్రమంలో సిటీకేబుల్ ఆపరేటర్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి సన్మానం

ప్రజాశక్తి-చల్లపల్లి

మండల పరిధిలోని నడకుదురుకు చెందిన పవన్ కళ్యాణ్ లావణ్య పదో తరగతి పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు శుక్రవారం ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రగతి ట్యుటోరియల్స్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఎస్సై సిహెచ్ చినబాబు, అక్షయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అడపా రవి, ఎస్వీఎల్ క్రాంతి కళాశాల ప్రిన్సిపల్ దుట్టా శివరాం ప్రసాద్, ప్రగతి టూటోరియల్స్ డైరెక్టర్ బండారు భూ ప్రవీణ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు. ప్రగతి ట్యుటోరియల్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ వి ఎల్ క్రాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థి లావణ్యకు ఇంటర్మీడియట్లో పూర్తి ఫీజు రాయితీ, స్టడీ మెటీరియల్స్ ఉచితంగా అందించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి మంచి సంకల్పంతో చదివితే ప్రభుత్వ పాఠశాలలో చదివినా, కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులతో పోటీపడి ఉన్నత శిఖరాలు అధిరోహించొచ్చునని ఎస్సై చిన్న బాబు విద్యార్థులకు సూచించారు.

ఎస్ఐ చిన్నబాబుకు సన్మానం.

ఇటీవల అంతర్ జిల్లా మోటార్ల దొంగలను పట్టుకుని రైతులకు ఎంతో మేలు చేసిన ఎస్ఐ చిన్నబాబును విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో విద్యా సంస్థ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు

పేదల సంక్షేమానికి ప్రాధాన్యత : కడవకొల్లు

ప్రజాశక్తి-అవనిగడ్డ

పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల వ్యవసాయ విభాగం సమన్వయకర్త కడవకొల్లు నరసింహారావు కొనియాడారు. అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని లంక మాన్యంలో రెండో సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. నరసింహారావు మాట్లాడుతూ ఎప్పుడైనా ప్రజలకు కావాల్సిన 1000 సర్టిఫికెట్లు ఒకేసారి అందజేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రమేష్ బాబు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఏటి మొగ్గ, ఎదురుమొండి బ్రిడ్జి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఇన్చార్జి ఎంపీడీవో పి శైలజ కుమారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, తహశీల్దార్ ఎల్ వి ఎస్ రామకృష్ణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, ఎంఇఒ ఎన్ శివశంకరరావు, ఆర్ఐ కే శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు తోట గణేష్, వార్డు సభ్యులు షేక్ ఖాసిం, ఈవో తోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైయినేజీ డిఇఇగా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-అవనిగడ్డ

పులిగడ్డ ఇరిగేషన్ శాఖలో హెడ్ వర్క్స్ సెక్షన్ లో ఏఈఈగా విధులు నిర్వహిస్తున్న పులిగడ్డ వెంకటేశ్వరరావుకు స్పెషల్ డ్రైనేజీ సబ్ డివిజన్ డి ఈ ఈ గా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. ఆ బాధ్యతలు తీసుకున్న ఆయన శుక్రవారం సంతకం చేసి విధుల్లో చేరినట్లు చెప్పారు. ఇరిగేషన్ శాఖలో క్రింది స్థాయి నుండి తన నైపుణ్యంతో రైతుల కోసం కృషి చేస్తూ వారి మన్నలను పొందుతున్నానని పేర్కొన్నారు. వ్యవసాయానికి సాగునీరు ఇవ్వడంలో ఎనలేని కృషి చేస్తున్నామన్నారు. రత్నకోడు అవుట్‌పాల్ స్లూయిజ్ గేట్లు, డ్రెయినేజీ సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషిచేస్తున్నానన్నారు. వెంకటేశ్వరరావును పలువురు రైతులు అభినందించారు.

ప్రభాకర్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం

ప్రజాశక్తి-అవనిగడ్డ

గత నాలుగు సంవత్సరాల నుండి మంచి ప్రభాకర్ రెడ్డి అనే వ్యక్తి దళితులను బండ బూతులు తిడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని టిడిపి నాయకులు విమర్శించారు. శుక్రవారం అవనిగడ్డలో తెలుగుదేశం ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో ఎన్నారై సోషల్ మీడియా మంచి ప్రభాకర్ రెడ్డి బొమ్మలను, పోస్టర్లను దహనం చేశారు. జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, పార్టీ నాయకులు బచ్చు రఘునాథ్, బర్మా శ్రీనివాసరావు, లింగం బాబూరావు, గుంటూరు వినయ్, తండు గంగాధర్, మెరుగు రంగనాథ్, లుక్కా వెంకట పిచ్చయ్య, చెన్ను గాంధీ, కొండవీటి పాండురంగారావు, పైడిపాముల బాబురావు, నులుకుర్తి రాము, మునిపల్లి రవి, మునిపల్లి బాబురావు, కొల్లూరి వాసు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళిక ఇంటర్ నుండే ప్రారంభం

- విద్యార్థులు సరైన మార్గాన్ని ఎంచుకోవాలి
- శారద కళాశాల చైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రస్తుత కాలంలో విద్యార్థులకు తమ భవిష్యత్తు ప్రణాళికను సూచించి వేసే తొలిమెట్టు ఇంటర్మీడియట్ నుండే మొదలవుతుందని, ఇంటర్ విద్య వారధి లాంటిదని ఇక్కడే మంచి నిర్ణయం తీసుకోవాలని శారద కళాశాల చైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు అన్నారు. గురునానక్‌నగర్‌లోని ఎన్ఎసి కళ్యాణమండపం నందు ఇంటర్ విద్యపై అవగాహనా సదస్సు శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా చైర్మన్ రమేష్‌భాబు మాట్లాడుతూ ఎంపిసి కాని, బైపిసి కాని మరి ఏ ఇతర విద్యా కోర్సులు అయినా సరే విద్యార్థులు తాము ఏమి చదవాలో దాని వల్ల వారి భవిష్యత్తులో ఏవిధమైన ప్రయోజనాలు పొందుతారో తెలుసుకుని తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇటువంటి విషయంలో విద్యార్థులు వారికి కావాల్సిన, తెలియని, రాబోయే భవిష్యత్తును నిర్ణయించే ప్రణాళికలను, సూచనలను, అనుభవాలను,మరెన్నో విషయాలను, మంచి నిపుణులైన వ్యక్తుల నుండి తెలుసుకోవాలన్నారు. అన్ని విషయలను తెలుసుకుని విద్యార్థులు వారి భవిష్యత్తును నిర్ణయించుకోవాలని ముఖ్యంగా తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న సీనియర్ లీగల్ ఎఫైర్స్ అడ్వైజర్ యుఎస్ స్టేట్ సౌమ్య సిల్వర్ మాట్లాడుతూ నేడు విద్యార్థులు రాబోయే భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వేసుకునే ప్రణాళికలు కేవలం వ్యక్తిగత ఆలోచనలకే పరిమితం కాకూడదన్నారు. గ్రూప్ డిష్కషన్‌తో కూడిన ఆలోచనలకు కూడా అవకాశం ఇస్తే మంచి భవిష్యత్తుకు ప్రణాళికలను వేసుకోవచ్చని తెలిపారు. సమాజంలో జరిగే మంచి, చెడులను గురించి తల్లిదండ్రులు, ఇటు పిల్లలతోనూ, పిల్లలు తమకు ఇతరుల ద్వారా జరిగే మంచి, చెడులు, బాధ ఇబ్బంది కలిగించే ఏవిషయాన్ని అయినా తల్లిదండ్రులతో స్వేచ్ఛగా



సీనియర్ లీగల్ ఎఫైర్స్ అడ్వైజర్ యుఎస్ స్టేట్ సౌమ్య

చర్చించాలన్నారు. తల్లిదండ్రులు తమకు ఉండే సంపాదన ఒత్తిడులను తగ్గించుకో వడానికి తమ పిల్లలను చదివించ కుండా బాల కార్మికులను చేసి వారి బంగారు భవిష్యత్తుకు ఇబ్బంది కలిగించకూడదని అన్నారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి మాట్లా డుతూ ముందుగా విద్యార్థులు స్కూలు నుండి అడ్మి షన్ ప్రారంభంలోనే తాము ఏమి చదవాలి, ఏ కోర్సు తీసుకోవాలి అనే విషయంపై ఒక చిన్న మంచి అవగాహనతో అడుగుపెట్టాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల అడ్వైజర్ ఈయస్ఆర్‌కె ప్రసాద్, కళాశాల జనరల్ మేనేజర్ జి.వి.రావు పలువురు అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

10న మహాధర్నాను జయప్రదం చేయాలి



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -నందిగామ : ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని, ముఖ్యమంత్రి హామీలు ప్రకారం అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనం పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుయేట్ ఇవ్వాలని కోరుతూ జులై 10, 11 తేదీల్లో 36 గంటలు మహాధర్నాను వెళ్తున్నామని తెలియజేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు నందిగామ ఐసిడిఎస్ అధికారి ఏసిడిపిఓ అధికారి కష్ణకుమారికి అర్జీ అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నందిగామ కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూ ఐసిడిఎస్ పరిరక్షణ కోసం. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్ ,పిఎఫ్, ఈఎస్ఐ ,గ్రాడ్యుటి అమలు చేయాలని కోరారు. గత 48 సంవత్సరాల నుండి గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు అనేక సేవలు అం దిస్తూ అంగన్వాడీలకు కనీస ఉద్యోగ భద్రత కల్పించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనం పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుయేట్ అమలు చేయాలని , ఇతర సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ అంగన్వాడీ అఖిల భారత కోరికల దినోత్సవం సందర్భంగా జులై 10 ,11 తేదీల్లో 36 గంటలు (పగలు రాత్రి) రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనిలో భాగంగా నందిగామ ప్రాజెక్ట్ నందిగామ మండలం ,చందర్లపాడు మండలం ,కంచికచర్ల మండలం, వీర్లపాడు మండలం ఉన్న అంగన్వాడి వర్కర్లు ,హెల్పర్లు ,మినీ వర్కర్లు ,అందరు పెద్ద సంఖ్యలో పాల్గొని మన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఈ పోరాటంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి కోల్లి సరళ ,సుజాత, చెన్నారాణి. ఫాతిమా, కతిజా ,పద్మ తదితరులు పాల్గొన్నారు.



టమోటాల పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నిత్యావసర ధరలను నియంత్రణ చేయడంలో జగన్ రెడ్డి విఫలమయ్యారని టిడిపి నేత, మాజీ ఎంఎల్‌సి బుద్ధా వెంకన్న విమర్శించారు. రథం సెంటర్‌లో శుక్రవారం బుద్ధా వెంకన్నతోపాటు నాగుల్ మీరా తోపుడు బండిపై టమాటాలు పెట్టి పంపిణీ చేశారు. పేదలకు ఉచితంగా, ఇతరులకు కిలో ముప్పై రూపాయలకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ధరల స్థిరీకరణకు మడు వేలకోట్లు కేటాయిస్తామని చెప్పిన సిఎం జగన్ మాట తప్పారని విమర్శించారు. టమెటా కిలో వంద నుంచి రూ.150 ధర పలుకుతోందన్నారు. మొక్కుబడిగా సబ్సిడీపై టమోటా పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు.

అక్రమంగా క్యాట్‌ఫిష్‌ల పెంపకం

- అల్లూరుపాడులో అక్రమ వ్యాపారం
- దాణా కింద భారీగా కోళ్ల వ్యర్థాల తరలింపు

ప్రజాశక్తి-వత్సవాయి : క్యాట్ ఫిష్‌ల పెంపకంపై నిషేధం ఉంది. కానీ వత్సవాయి మండలంలోని అల్లూరుపాడు - వత్సవాయి సరిహద్దు ప్రాంతాలలో చాటుమాటుగా క్యాట్ ఫిష్ ల పెంపకాలు జోరుగా జరుగుతూనే ఉన్నాయి. ఆల్లూరుపాడు గ్రామంలో కొంతమంది అక్రమ వ్యాపారం చేస్తున్నారు. సాధారణంగా చేపలు తింటే మంచిదని నిపుణులు చెబుతారు. చేపలు నీటిలో ఉండే నాచు ..చిన్న చిన్న చేపల్ని పెద్ద చేపలు తిని పెరుగుతాయి. కానీ క్యాట్ ఫిష్ లు మాత్రం అలా కాదు. కుళ్లిపోయిన జీవరాశుల కళేబరాలు.. కుళ్లిన వ్యర్థాలు తిని భారీగా పెరిగిపోతాయి. అంతేకాదు క్యాట్ ఫిష్ లు పెంచే చెరువుల్లో ప్రమాదవశాత్తు ఏమైనా జంతువులు గానీ దిగితే వాటిని కూడా క్యాట్ ఫిష్ లు స్వాహా చేసేస్తాయి. దొరికితే మనుషుల్ని కూడా చంపి తినేస్తాయి. అంటే క్యాట్ ఫిష్ లు ఓ రకమైన రాకాసి చేపలు అని చెప్పుకోవచ్చు. ఈ క్యాట్ ఫిష్ లు మంచినీటిలోనే కాదు మురుగునీరు..ఆఖరికి డ్రైనేజీ నీటిలో కూడా పెరుగుతాయి. క్యాట్ ఫిష్ ల పెంపకానికి పెద్దగా ఖర్చు ఉండదు. పైగా వీటికి ఆహారంగా చనిపోయిన కోళ్లు, కుళ్లిపోయిన వ్యర్థాలు వేసి పెంచుతారు. ఖర్చు తక్కువ..అతి త్వరగానే పెరిగిపోయే ఈ చేపల పెంపకానికి పెద్దగా కష్టపడనక్కరలేదు. పైగా భారీగా పెరుగుతాయి. వీటిని తింటే ఆరోగ్యానికి హాని కూడా. దీంతో ఈ క్యాట్ ఫిష్ ల పెంపకాలపై నిషేధం ఉంది. కానీ మండలం లోని పలు ప్రాంతాల్లో రహస్యంగా క్యాట్ ఫిష్ ల పెంపకాలు జరగుతున్నాయి. భారత్ లో క్యాట్ ఫిష్ ల పెంపకాలతో పాటు అమ్మటాన్ని కూడా నిషేధించారు. నిషేధం ఉండీ అవితింటే, ఆరోగ్యానికి హానికరంగా ఉండే ఈ చేపల్ని ఎవరు తింటారు? ఎందుకు కొంటారు? అనే అనుమానం రావచ్చు. అక్కడే ఉంది ఈ క్యాట్ ఫిష్ లు అమ్మే వ్యాపారుల కిటుకు..ఈ క్యాట్ ఫిష్, ఎంతో డిమాండ్ ఉండే కొరమీన్ను చేపలా కనిపిస్తుంది. కొరమీనుకు..క్యాట్ ఫిష్ కు తేడా తెలియని వారు దాన్నే కొరమీను అనుకుని కొనేస్తుంటారు. పైగా కొరమీను కిలో రూ.400లు ఉంటే క్యాట్ ఫిష్ మాత్రం మహా అయితే కిలో రూ.150 ఉంటుంది. కొరమీనులాగా క్యాట్ ఫిష్ నల్లగా జిగురుగా ఉంటుంది. కానీ క్యాట్ పిష్ కు మీసాలుంటాయి. కొర్రమీనుకు మీసాలు ఉండవ్. దీంతోచేపలవ్యాపారులు తెలివి,ఉఫయోగించి..క్యాట్ ఫిష్ కు ఉండే మీసాలు కట్ చేసి అమ్మేస్తుంటారు. కొర్రమీనుకు..క్యాట్ ఫిష్ కు తేడాలు తెలియనివారు దాన్నే కొరమీను అనుకుని కొనేస్తుంటారు. ఇటువంటి మోసాలతో నిషేధం ఉన్న క్యాష్ ఫిష్ ల దందా కొనసాగుతోంది. అటు రహస్య పెంపకాలు ఇటు మోసాల అమ్మకాలతో క్యాట్ ఫిష్ ల దందా కొనసాగుతూనే ఉంది. అలా అక్రమ పెంపకాలను.. మోసాల అమ్మకాలు కొనసాగుతునే ఉన్నాయి. పొలాల మధ్యలో ఉండే చిన్న చిన్న చెరువుల్లో క్యాట్ ఫిష్ ల పెంపకాలు యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. కోళ్ల వ్యర్థాలను వివిధ మండలాల నుంచి భారీగా కొనుగోలు చేసి అర్ధరాత్రి సమయంలో పెనుగంచిప్రోలు నుండి వత్సవాయి మండలంలోని ఆల్లూరుపాడు గ్రామానికి భారీ స్థాయిలో వాహనాలు యదేచ్ఛగా తిరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ప్రజలకు క్యాన్సర్ వాదిని కలిగించే క్యాట్ ఫిష్ లను మరియు అక్రమ కోళ్ల వ్యర్థాల తరలింపుపై దష్టి సారించి సంబంధిత చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.





'పశ్చిమ' టికెట్ టిడిపి అభ్యర్థికే ఇవ్వాలి

- నారా లోకేష్‌కు యేదుపాటి రామయ్య విజ్ఞప్తి



నారా లోకేష్‌తో కలిసి నడుస్తున్న యేదుపాటి రామయ్య

ప్రజాశక్తి - భవానీపురం : నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలోని రాజుపాలెం గ్రామంలో టిడిపి యువగళం కార్యక్రమంలో శుక్రవారం నారా లోకేష్‌తో కలిసి ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య నడిచారు. లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్‌కు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితిని రామయ్య వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తులు ఉన్నా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టికెట్ టిడిపి అభ్యర్థికే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమంలో టిడిపి బలంగా ఉందని, గతంలో కూడా 11 మంది టిడిపి కార్పొరేటర్లు ఇక్కడ గెలుపొందారని అన్నారు. పశ్చిమంలో టిడిపి అభ్యర్థిని తాము గెలిపించుకుంటామని లోకేష్‌కు యేదుపాటి రామయ్య వివరించారు.

11న మంత్రి విడుదల రజిని జగ్గయ్యపేట రాక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఈనెల 11వ తేదీన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడుదల రజిని జగ్గయ్యపేటకు రానున్నారు. పలు అభివద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను జగ్గయ్యపేట పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ ను పరిశీలించారు. సభా వేదిక స్థలాన్ని ఎంపిక తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు కార్యక్రమంలో భాగంగా మూడు కోట్ల రూపాయల నాబార్డు నిధులతో పురాతనమైన ప్రభుత్వ హాస్పిటల్లో పునర్నిర్మాణం చేయడంతో 30 పడకల నుంచి 50 పడకలకు పెంచడం అదేవిధంగా వైద్య సిబ్బందిని కూడా పెంచామన్నారు. ఆధునిక సాంకేతిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని వీటన్నిటిని మంత్రి విడుదల రజిని ప్రారంభించనున్నారని తెలిపారు. అదేవిధంగా తొర్రగుంటపాలెం నందు 90 లక్షల రూపాయలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను, అదేవిధంగా బలుసుపాడు రోడ్డు జగనన్న కాలనీ నందు నిర్మించిన మరొక అర్బన్ హెల్త్ సెంటర్ ను కూడా మంత్రి చేతుల మీదగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.

'డయల్ యువర్ సిపి'కి 12 ఫిర్యాదులు



ప్రజాశక్తి-విజయవాడ : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి శుక్రవారం జరిగే డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమాన్ని ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా శుక్రవారం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కేటాయించిన 0866-2490613 నెంబర్ కు ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ కమిషనర్ తెలిపారు.వీటిలో ట్రాఫిక్ సమస్యలు, అసాంఘిక శక్తుల, కుటుంబ కలహాలు, ఆర్థికనేరాలు , స్థలం తగాదాల తదితర మొత్తం 12 కాల్స్ చేయగా పోలీస్ కమీషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ యస్.హెచ్.ఓ.లతో , ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించే దిశగా ఆదేశాలు జారి చేశారు.

పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలి

ప్రజాశక్తి-గన్నవరం

పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం గన్నవరం సచివాలయం 2 పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం చేయలేని పనులన్నీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తోందన్నారు. కులం మతం రాజకీయంతో సంబంధం లేకుండా అందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింప చేస్తోందన్నారు. అందువల్ల ప్రజలు ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలన్నారు. పాలిచ్చే గేదెను వదులుకొని దున్నపోతును తెచ్చుకున్న సామెత వంటి పనులు చేయొద్దని సూచించారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, ఎంపీడీవో, ఇతర అధికారులు పాల్గొన్నారు. గన్నవరం సచివాలయం1లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌పాటుగా జిల్లా రిజిస్ట్రార్ దుర్గాప్రసాద్, గుడివాడ ఆర్‌డిఒ పద్మావతి, తహశీల్దార్ నరసింహారావు, ఎంపిడిఒ సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** మండలంలోని కూరాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సచివాలయ పరిధిలో 140 మందికి ధృవీకరణలు అందజేశారు. ఎంపీడీవో దారపు శ్రీనివాస్ మాట్లాడారు. ఎం.పి.టి.సి. సభ్యులు కొండదాసు వీర వెంకట ప్రభాకరరావు , వైయస్సార్ పార్టీ నాయకులు మహారెడ్డి మురళీ కృష్ణ , సాయిన దుర్గా ప్రసాద్ , కోటప్రోలు శివ నాగ జయ ప్రసాద్ , మండల తహశీల్దారు అబ్దుల్ రెహమాన్ మస్తాన్, మండల విస్తరణాధికారి .వి. దిలీప్ కుమార్ ,మండల డిప్యూటి తహశీల్దారు కనకదుర్గ, పంచాయతీ కార్యదర్శి సి. హెచ్. ఉమామహేశ్వర రావు,ఎం.ఎల్.ఓ శివ, సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, వాలంటిర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు. గుడివాడ : గుడివాడ రూరల్ మండలం మల్లయ్యపాలెం గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం ఎపిపి గద్దె పుష్ప రాణి, జడ్‌పిటిసి సభ్యులు గోళ్ళ రామకృష్ణ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే లక్ష్యంతో 11 రకాల ప్రధాన ధృవపత్రాలను అతి తక్కువ సమయంలో ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి వైస్ చైర్మన్ కంభంపాటి రాజ్యలక్ష్మి, తహశీల్దార్ కె.ఆంజనేయులు, ఎంపీడీవో వెంకటరమణ, అర్‌డబ్ల్యూ ఎస్ ఏఇ డి.వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ఉయ్యూరు :** జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా ప్రభుత్వం అందజేస్తోందని మండల ప్రత్యేక అధికారి జ్యోతి అన్నారు. చినఓగిరాలలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి 190 మందికి సర్టిఫికెట్లు, 30 మందికి సర్వీసులు అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ యెనిగళ్ల శిరీష, ప్రత్యేక అధికారి సరళ, ఎంపీడీవో విమాదేవి, తహసీల్దార్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. ఉయ్యూరులో ఉయ్యూరు 7, 9 వార్డులకు 4వ సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ సారథి, చైర్మన్ వి. సత్యనారాయణ, వైస్ చైర్మన్ సోలె సురేశ్, 9వ వార్డు కౌన్సలర్ వూర శ్రీవాణి, కమిషనర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అన్ని రకాల ధృవీకరణలు అందుతున్నాయని వైసిపి తాడిగడప మున్సిపల్ కమిషనర్ ప్రకాష్ కోరారు.



గన్నవరంలో మాట్లాడుతున్న డాక్టర్ వంశీ



ఉయ్యూరు మండలంలో



పెనమలూరు మండలంలో



గుడ్లవల్లేరు మండలంలో

10 నుంచి అంగన్వాడీ ఉద్యోగుల నిరసనలు

ప్రజాశక్తి-గన్నవరం

అఖిల భారత కోర్కెల దినం సందర్భంగా ఈనెల 10,11 తేదీల్లో మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఏపీ అంగన్వాడీ కార్యకర్తల అసోసియేషన్ గన్నవరం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కనకదుర్గ, రమాదేవి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ అమలు చెయ్యాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ పరిరక్షణ కోసం, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చెయ్యాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కాలంలో ప్రభుత్వ విధానాల వల్ల పెట్రోల్,డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను అనేక రెట్లు పెరిగాయన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదనీ, 2017 నుండి టిఎ బిల్లులు ఇవ్వడం లేదనీ, 2022 ఏప్రిల్ 25 అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని ఆదేశించినా చేయలేదన్నారు. రకరకాల యాప్‌లతో పనిభారాన్ని పెంచారన్నారు. అంగన్వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయటం లేదన్నారు. సెంటర్ల నిర్వహణకు పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితికి అంగన్వాడీలు నెట్టబడ్డారని చెప్పారు. సిఐటియు జిల్లా నాయకులు మహేష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలనీ, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలన్నారు. పామర్రు : ఈనెల 10, 11 తేదీల్లో మచిలీపట్నంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే 36 గంటల నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) నాయకులు పిలుపునిచ్చారు. 10న కోర్కెల దినం సందర్భంగా దేశవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేయాలని అఖిల భారత కమిటీ పిలుపుమేరకు ఈ నిరసనకు పిలుపునిచ్చామని పామర్రు ప్రాజెక్ట్ కార్యదర్శి కె.ఉమారాణి పిలుపునిచ్చారు. అంగన్వాడీ ఉద్యోగులకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్నా ముఖ్యమంత్రి హామీ నీటి మీద రాతగా మిగిలిందని పేర్కొన్నారు. సెంటర్ల నిర్వహణకు పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితికి అంగన్వాడీలు నెట్టబడ్డారని గుర్తుచేశారు. అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమిషనర్ ఎంఎస్కే, ఎమ్మార్వో, ఎండిఓ, స్థానిక చోటామోటా రాజకీయ నాయకులు విజిట్ల పేరుతో అంగన్వాడీలను అవమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. హెల్పర్లు, మినీ వర్కర్లంతా పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి కె.ఉమారాణి, జి.నాగలక్ష్మి, బి విజయలక్ష్మి, పి పావని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఒడుగు గంగాధర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వంశీకి వినతిపత్రాన్ని అందజేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులు



పామర్రు సిడిపిఒకు వినతిపత్రాన్ని అందజేస్తున్న అంగన్వాడీ యూనియన్ నాయకులు

13న చైర్మన్‌గా నాగ కుమారి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-పెడన

పెడన పురపాలక సంఘం నూతన చైర్‌పర్సన్‌గా కటకం నాగకుమారి ఈనెల 13న ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఐదేళ్ల పదవీ కాలాన్ని జోష్నా రాణి గంగయ్యకు రెండు, కటకం నాగకుమారి ప్రసాద్‌కు మూడు సంవత్సరాలుగా నిర్ణయిస్తూ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన తరుణంలో రాష్ట్ర గృహనిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్ నిర్ణయించారు. చైర్పర్సన్ బల్ల జ్ఞాన లింగ జోష్నరాణి రెండేళ్లపాటు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల తన పదవీకాలం పూర్తికావటంతో రాజీనామా కూడా చేశారు. ఈ నేపథ్యంలో వైసిపి పార్టీ ఒప్పందంలో భాగంగా ఈనెల 13వ తేదీన కటకం నాగ కుమారిచైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పట్టణంలోని ఏడో వార్డు నుంచి ఆమె కౌన్సిలర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈనెల తొమ్మిదో తేదీన ఈ మేరకు నోటిఫికేషన్‌ను కమిషనర్ ఇవ్వనున్నారు. మొత్తం 23 మంది కౌన్సిలర్ల లో వైసీపీ నుంచి 21 మంది గెలువగా, టిడిపి, జనసేన పార్టీలు చెరొక స్థానాన్ని గెలుచుకున్నాయి. చైర్మన్గా బళ్ళ జోష్నారాణి రెండు సంవత్సరాలమూడు నెలలు పాటు బాధ్యతలు నిర్వహించిన సంగతి తెలిసిందే. పార్టీ పరంగా చేసుకున్న ఒప్పందంలో భాగంగా రెండో పర్యాయం నాగ కుమారి చైర్మన్ బాధ్యతలు తీసుకునే విధంగా మంత్రి సమక్షంలో కౌన్సిల్ సభ్యులు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగానే ఎన్నికల కమిషన్ ఈ మేరకు ప్రొసీడింగ్ ఆర్డర్స్‌ను జారీ చేసింది. నాగకుమారి ఎన్నిక లాంఛన ప్రాయమే.



సామాన్యులకు ఆర్థిక సహాయమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపిపి

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

ఉంగుటూరు మండలం , పొట్టిపాడు సచివాలయం పొట్టిపాడు ఎన్.ఎ పేట గ్రామాలు మండల స్థాయి అధికారుల టీం జి.ఎస్.వి శేషగిరిరావు అధ్యక్షతన జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లడుతూ ప్రతి మనిషికి కనీస అవసరమైన కూడు, గూడు,బట్ట అనే ఈ మూడు ముఖ్యమైన వాటితో సమాజంలో జీవించడానికి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అర్థిక సహాయం అందించటమే సిఎం వైఎస్ జగన్ ధ్యేయమన్నారు. పొట్టిపాడు గ్రామ సర్పంచ్ కె.జ్యోతి , ఎన్ఎ పేట గ్రామ సర్పంచ్ ఎన్.నాగరాజు, మండల పరిషత్ అధ్యక్షులు వి.సరోజిని, పొట్టిపాడు పంచాయతీ కార్యదర్శి జి.అప్పారావు, సచివాలయ కన్వీనర్ సుధాకర్, వీరబాబు, వార్డు సభ్యులు వలి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, జి.బాలాస్వామి వైసిపి నాయకులు, గృహ సారధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం

విద్యుత్ లైన్ల మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో.. 33/11కేవీ గన్నవరం సబ్ స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎపి సిపిడిసిఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. గన్నవరం, మర్లపాలెం, చిన్న అవుటపల్లి, దావాజీగూడెం, అల్లాపురం, దుర్గాపురం, బీబీ గూడెం, గొల్లనపల్లి, చిక్కవరం ఇండస్ట్రీస్ ప్రాంతాల్లో నిలుపుదల చేస్తామని పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతోందన్నారు. సమాన అవకాశాలను ఒక హక్కుగా గుర్తించిందన్నారు. మహిళల పట్ల సమాజంలో ఎదురవుతున్న సవాళ్లను యువత ధైర్యంగా ఎదుర్కోవాలని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం జరిగే ఉమెన్ డిగ్నిటీ డే మహిళలకు భరోసా కల్పించి పిచ్చి వేషాలు వేసే వారికి ఒక హెచ్చరికగా సాగాలన్నారు. ఎస్పీ సరిత మాట్లాడుతూ ఉమెన్ డిగ్నిటీ డే అనేది ప్రపంచంలో ఎక్కడా లేదని, మొట్టమొదటిసారిగా మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ దీనిని ప్రారంభించారని అన్నారు. దిశ యాప్‌ను విద్యార్థినులు ఒక రక్షణ కవచంగా మార్చుకోవాలని సూచించారు. సమస్యల్లో ఉన్న మహిళలకు ప్రభుత్వ, పోలీసు యంత్రాంగం సహాయపడే విధానాలను వివరించారు. హెల్ప్ లైన్ నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మార్పు ట్రస్ట్ సూయజ్, సహాయ, మహిళా కమిషన్ అధికారులు శైలజ, పూజిత, మాధవి, నాగమణి, కొత్తపల్లి రజిని చౌదరి వందలాది మంది విద్యార్థినులు ఉత్సహంగా పాల్గొన్నారు.

శ్రమ దోపిడీలో ఆర్‌టిసి పారిశుధ్య కార్మికులు

వేతనాలతో రెండు దశాబ్దాల నుంచి పని చేస్తున్నా తమ గురించి పట్టించుకునే నాధుడే ఉండటం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేని అనారోగ్య సమస్యగానీ, ఇతర పనుల రీత్యాగానీ కార్మికులు ఒక రోజు సెలవు పెడితే వేతనంలో రూ.400లను కాంట్రాక్టర్ కోత విధిస్తున్నాడు. అదే కార్మికుడికి రోజుకు వేతనం రూ.337 మాత్రమే ఇస్తున్నాడు. సెలవు పెట్టకపోయినా కొందరి వేతనాలు కట్ అవుతూనే ఉంటాయని పలువురు కార్మికులు చెబుతున్నారు. డబుల్ డ్యూటీ చేస్తే అదనపు వేతనం ఇవ్వాల్సిన సదరు కాంట్రాక్టర్ కేవలం రూ.200తోపాటు మరో రూ.40 టిఫన్ ఖర్చులకు ఇస్తాడని అంటున్నారు. వస్తున్న అతి తక్కువ వేతనంలో కూడా ఇఎస్ఐ, పిఎఫ్ రూపంలో ప్రతి ఒక్కరి నుండి నెలకు రూ.1600 మినహాయించుకుంటున్నారు. కార్మికుల వాటా సొమ్ముకు కాంట్రాక్టర్ వాటా సొమ్మును కలిపి ఇఎస్ఐ, పిఎఫ్ చెల్లించాల్సి ఉంది. కానీ ఈ డబ్బులు ఎంత వరకు జమవుతున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది.

సాంకేతిక పరిజ్ఞానంతో మత్స్య ఉత్పత్తి పెంపు

తెలుసుకోవడంపై దేశంలోని మత్స్యకారులకు సంబంధిత సంస్థ నేరుగా వివరించి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సముద్ర సమాచార వ్యవస్థ మత్స్యకారులకు అవసరమైన సమాచారాన్ని అందిస్తుందన్నారు మచిలీపట్నంలో రీజనల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి ఎంపి వి.బాలశౌరి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా .కొచ్చిన్ షిప్ యార్డ్ వారు డీప్ సీ ఫిషింగ్ గురించి ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ ఇన్‌క్వస్ డైరెక్టర్ డాక్టర్ టి శ్రీనివాస కుమార్, భూ విజ్ఞాన శాస్త్రం మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ సెంథిల్ పాండియన్, కత్తివెన్ను జడ్పిటిసి మైలా రత్నకుమారి, మత్స్య సహకార సంఘాల ప్రతినిధులు చింత గోవిందరాజులు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి - భవానీపురం : జగనన్న సంక్షేమ కార్యక్రమంలో భాగంగా బిసి క్యాంపింగ్ కార్యక్రమం శుక్రవారం నగరంలోని 43వ డివిజన 133వ సచివాలయం పరిధిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ బిసి కులాల పర్యవేక్షకులు, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, 43వ డివిజన్ పరిధిలో ఊర్మిళ నగర్ సీతారెడ్డి కాలనీ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి, మాగం ఆత్మారాము, అయితా కష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు.

ఉచితంగా నాట్య శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నర్ పేట ఎంజి రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఉచితంగా నాట్య శిక్షణ ఇవ్వనున్నట్లు గ్రంథాలయ అధికారి కె.రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం 11 నుండి 12 గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అన్ని వససుల వారు ఈ శిక్షణకు హాజరు కావొచ్చని ఆమె తెలిపారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి : జెసి

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ అర్హత ఉన్నప్పటికి పలు కారణాలతో లబ్ధి చేకూరని వారు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న క్యాంపుల్లో అవసరమైన ధృవ పత్రాలను పొందవచ్చన్నారు. ఈ పరిశీలనలో విజయవాడ రూరల్ తహశీల్ధార్ జాహ్నవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రూ.3.92 కోట్ల పంటల బీమా పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా జిల్లాలో 19,087 మంది రైతులకు 3 కోట్లా 92 లక్షల 20 వేల రూపాయల మేర బీమా పరిహార లబ్ధి చేకూరనుందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ 2022 సీజన్‌లో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని నోటిఫై చేయబడిన వరి పంటకు, మండలం యూనిట్‌గా నోటిఫై చేయబడిన వర్షాధారిత పత్తి, నీటి పారుదల కింద సాగు జరుగుతున్న మిరప, జిల్లా యూనిట్‌గా నోటిఫై చేయబడిన మొక్కజొన్న, పెసర పైర్లకు పంట కోత ప్రయోగాల దిగుబడుల ప్రాతిపదికన ఉచిత పంట బీమా పథకం వర్తింపచేసినట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఈనెల 8న "రైతుదినోత్సవం"గా ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా వేడుకలను జరగనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా బీమా పరిహారాన్ని సిఎం చేతుల మీదుగా అందించనున్నారని తెలిపారు. నగరంలోని జలవనరుల శాఖ కార్యాలయ ఆవరణలోని రైతు శిక్షణ కేంద్రంలో శనివారం ఉదయం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో పాల్గొనే కార్యాక్రమాన్ని వర్చువల్‌గా వీక్షించి అనంతరం జిల్లాలోని 19,087 మంది రైతులకు సుమారు రూ.3.92 కోట్ల మేర ఉచిత పంటల బీమా పరిహారపు చెక్కును అందిస్తామని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

పాఠ్య పుస్తకాలను ఉచితంగా ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని, కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పిడిఎస్‌యు ఆధ్వర్యాన ఇంటర్మీడియట్ ప్రాంతీయ కార్యాలయం (ఆర్ఐఒ)లో ఎఒ అరుణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర అధ్యక్ష కార్యదర్శులు పి.వైష్ణవి, ఆర్.వేణు, నాయకులు ఆర్. వేణు, మోహన్, భరత్, జస్వంత్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

కుటుంబం, అపార్టుమెంట్ల వాసుల ఓట్లు ఒకే పోలింగ్ స్టేషన్లో : కలెక్టర్ సూచన

ప్రజాశక్తి - విజయవాడ : ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు బూత్ స్థాయి అధికారుల (బిఎల్‌వోలు)ను ఆదేశించారు. స్పెషల్ సమరీ రివిజన్-2024లో భాగంగా క్షేత్రస్థాయి ఓటర్ల జాబితా పరిశీలనలో భాగంగా శుక్రవారం నగరంలోని విశాలాంధ్ర రోడ్డులోని సీతారామపురం ఏరియాలోని మైహోం ఎన్‌క్లేవ్ అపార్టమెంట్లో బిఎల్‌వోలు నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా పరిశీలనను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ అక్టోబర్ 17వ తేదీ నుండి ప్రారంభం కానున్న ప్రీరివిజన్ యాక్టివిటీలో భాగంగా ఆయా ఓటర్లకు పోలింగ్‌స్టేషన్ల సరిహద్దులు నిర్ధారిస్తున్నామన్నారు. ఆయా సరిహద్దుల్లో ఉండేగృహాలు, ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా బిఎల్‌వోలు చూసుకోవాల్సి ఉంటుందన్నారు. ఒకే అపార్టిమెంట్లో నివాసం ఉంటున్న ఓటర్లు వేర్వేరు పోలింగ్ స్టేషన్లకు వెళ్లకుండా చూడడం, కుటుంబంలోని ఓటర్లందరు ఒకేపోలింగ్ స్టేషన్లలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం చేయాలన్నారు. ఓటర్ల జాబితా తనిఖీలో భాగంగా నివాసం లేనటువంటి ఓటర్ల విషయంలో పేరు తొలగింపునకు నిర్దేశించిన ఫారం 7కు మరణ ధృవీకరణ పత్రాన్ని జతచేయాలన్నారు. ఫారం 8కు సంబంధించి నియోజకవర్గ పరిధిలోనే కాకుండా ఇతర నియోజకవర్గాలకు ఓటరు మార్పుకు అవసరమైన దరఖాస్తులను బిఎల్‌వోలు తమతోపాటు తీసుకెళ్లాలన్నారు. ఎక్కువ మంది ఓటర్లు నమోదై ఉన అపార్టమెంట్లకు సంబంధించి ఆయా మేనేజ్‌మెంట్ల వారిని సంప్రదించి ఓటర్ల జాబితా సరిచూసుకునేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. అక్టోబర్ 15 నుండి నవంబర్ 30వ తేదీ వరకు క్లయిమ్స్, అభ్యంతరాలను ఫిల్లింగ్ చేసుకుని డిసెంబర్ 26న పరిష్కరించాలన్నారు. 2024 జనవరి 5వ తేదీ నాటికి తప్పులు లేని ఖచ్చితమైన తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ డిల్లీరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో వెంట విజయవాడ సెంట్రల్ తహాశీల్దార్ వెన్నెల శ్రీనివాస్, బిఎల్‌వోలు ఉన్నారు.

బ్యూటీషియన్ కోర్సు శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహిళలు ఆర్థికాభివద్ధిని కలిగి ఉండాలన్న ఉద్దేశంతో వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యాన ఎన్నో కార్యక్రమాల ద్వారా మహిళలకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామని సంస్థ అధ్యక్షులు డాక్టర్ బొల్లినేని కీర్తి ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా బ్యూటీషియన్ కోర్సును అందుబాటులోకి తెస్తున్నామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న యువతులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణులైన మహిళలు ఈ నెల 25వ తేదీలోపు నగరంలోని వాసవ్య మహిళా మండలిలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. శిక్షణా కాలం మూడు నెలలు పూర్తిచేసిన వారికి ధృవీకరణ పత్రాలను అందిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు 7702737964, 08662470966, 8332842084 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు : జెసి

ప్రజాశక్తి - విజయవాడ : రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను తక్కువ ధరకే అందించడం తోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఎస్టేట్ అధికారులను ఆదేశించారు. రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు అందిస్తున్న సేవలపై శుక్రవారం నగరంలోని జాయింట్ కలెక్టర్ కార్యాలయ ఛాంబర్‌లో మార్కెటింగ్, ఎస్టేట్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసదర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతు బజార్ల ద్వారా నాణ్యమైన కూరగాయలు, నిత్యావసరాల అందిస్తున్నామన్నారు.

CHANGE OF NAME

I Karnati Anil (Old Name), S/o. Krishna, R/o. Konijerla Vill., Krishna Dist. A.P. Have changed my name as **KARNATI ANIL KUMAR, S/o. Krishna (New Name).** R/o. Konijerla Vill., NTR Dist. A.P. Here after my name known as **KARNATI ANIL KUMAR, S/o. Krishna (New Name).**

మొదటి పేజీ తరువాయి

బిల్లు...గొల్లు...

పడుతోంది. ప్రతినెలా యూనిట్‌కు 40 పైసల చొప్పున పెంచడంతోపాటు సంవత్సరాంతంలో 2023-24 సంవత్సరానికి సంబంధించి ట్రూ అప్ ఛార్జీల భారం మోపే ప్రమాదం కూడా పొంచి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కుమ్మక్కయి తమను విద్యుత్ ఛార్జీల పేరుతో దోపిడీ చేస్తున్నాయని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచలేదంటూనే స్థిర ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, విద్యుత్ సుంకం, ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీల పేరుతో దొడ్డి దారిన ప్రభుత్వం గృహ వినియోగదారులతోపాటు చిరు వ్యాపారుల పైన అధిక భారం మోపుతున్నది.

అజిత్‌సింగ్ నగర్‌కు చెందిన చిరు వ్యాపారి అచ్చాయమ్మ బిల్లు

సర్వీస్ నెంబర్	: 642518116191
విద్యుత్ వినియోగం	: 35 యూనిట్లు
విద్యుత్ బిల్లు	: రూ.129
స్థిరచార్జి	: రూ.75
కస్టమర్ ఛార్జి	: రూ.30
విద్యుత్ సుంకం	: రూ.24
2014-19 ట్రూ అప్ ఛార్జి	: రూ.79.66
2021 సర్దుబాటు	: రూ.2.02
2023 మే సర్దుబాటు	: రూ.10.40
మొత్తం సర్దుబాటు ఛార్జీలు	: రూ.92.08
మొత్తం బిల్లు	: రూ.351
అసలు విద్యుత్ బిల్లుపై కొసరు ఛార్జీలు	: 172 శాతం
అందులో సర్దుబాటు ఛార్జీలు	: 116 శాతం
సగటు విద్యుత్ బిల్లు యూనిట్‌కు	: రూ.3.68
అన్ని ఛార్జీలు కలిపి సగటు	: రూ.10.02

భారాలపై పునరాలోచించాలి

ప్రభుత్వాలే బాధ్యత వహించాలన్నారు. కార్పొరేట్ల లాభాల కోసం స్మార్ట్‌మీటర్లు బిగించేందుకు ప్రయత్నాలు ముమ్మురం చేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ భారాలపై పునరాలోచించకపోతే పౌర సమాజంతో కలిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, నాయకులు కె.దుర్గారావు, సిహెచ్.శ్రీనివాస్, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

COURT NOTICE

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE MACHILIPATNAM
IN O.S.No: 553/2022
Between
Sammeta Anusha.........Plaintiff
And
Sammeta Naga Lakshmi & 2 others ....Defendants
To,
3rd Defendant
Sammeta Pradeep
S/o. (Late) Venkateswara Rao, Hindu
D.No: 341, Driver @Gumastala Colony, Machilipatnam - 521 001
Please take notice that the plaintiff was filed above suit against you and the same stands posted to 18-07-2023 for your appearance on that day at 10-30 a.m., either to person or through an advocate failing which the matfer will be heard and determined in your absence.
Vijayawada
Dt. 05-07-2023
(By order of this Hon'ble Court)
P.V.V.Satyanarayana,
Advocate for Plaintiff
Vijayawada.
Ph: 9848631566

COURT NOTICE

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE MACHILIPATNAM
I.A.No: 177 /2022
IN O.S.No: 553/2022
Between
Sammeta Anusha....Petitioner / Plaintiff
And
Sammeta Naga Lakshmi & 2 others ....Respondents/ Defendants
To,
3rd Respondent/ Defendant
Sammeta Pradeep
S/o. (Late) Venkateswara Rao, Hindu
D.No: 341, Driver@Gumastala Colony, Machilipatnam - 521 001
Please take notice that the plaintiff was filed above suit along with above interlocutory application against you and the same stands posted to 18-07-2023 for your appearance on that day at 10-30 a.m., either to person or through an advocate failing which the matfer will be heard and determined in your absence.
Vijayawada
Dt. 05-07-2023
(By order of this Hon'ble Court)
P.V.V.Satyanarayana,
Advocate for Petitioner/ Plaintiff
Vijayawada.Ph: 9848631566

దావా సమన్లు
మహారాజశ్రీ విజయవాడ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.400/2022

Between:
తాళ్ళ సత్యనారాయణరెడ్డి ....వాది
మరియు
1)డోకల కోటయ్య
2)డోకల సరళవేణి ...ప్రతివాదులు

To,
డోకల కోటయ్య, తండ్రి డోకల కృష్ణాంజనేయులు,
డోర్ నెం.10-285-ఎ401,
శ్రీ బాలాజీ అపార్టుమెంటు, రెండవ లైను,
ఆర్.టి.వో.ఆఫీసు దగ్గర, రాజేంద్ర నగర్, గుడివాడ,
కృష్ణాజిల్లా. **ప్రతివాది-1**
డోకల సరళ వేణి, భర్త డోకల కోటయ్య,
డోర్ నెం.10-285-ఎ401,
శ్రీ బాలాజీ అపార్టుమెంటు, రెండవ లైను,
ఆర్.టి.వో.ఆఫీసు దగ్గర, రాజేంద్ర నగర్, గుడివాడ,
కృష్ణాజిల్లా. **ప్రతివాది-2**


ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా-పై నంబరు గల దావాను వాది మీపై మనీ రికవరీ నిమిత్తం పై కోర్టులో దాఖలు చేసియుండగా ఎన్ని పర్యాయములు మీకు సమన్లు పంపిననూ మీరు తీసుకొనుటలేదనియూ, అందువలన ఈ ప్రకటన ద్వారా మీకు పైదావాలో మీ హాజరు నిమిత్తం ది.10-07-2023కు కోర్టువారు వాయిదా వేసి యున్నారు. పై తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు గానీ, మీ తరుపున న్యాయవాది గానీ పై కోర్టునందు హాజరుపడి పై దావాలో మీకు ఆక్షేపణలు ఏమైనా వున్నయెడల తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షములో విచారించి తగు ఉత్తర్వులు జారీచేయబడునని ఇందుమూలముగా పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

వాయిదా:10-07-2023
(కోర్టు వారి ఉత్తర్వులతో)

ఇట్లు
కరిణి చంటిరాజు,
బి.కాం., బి.యల్.,
వాది తరపున న్యాయవాది, విజయవాడ.

60 ఏళ్ల సమస్యకు పరిష్కారం

ఎంఎల్‌ఎ వంశీ వినతితో చొరవ చూపిన కలెక్టర్ రాజబాబు



ఉత్తర్వులను అందజేస్తున్న కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా), గన్నవరం

బాపులపాడు మండలం వెంకటాపురం గ్రామం సెక్షన్ 22 ఏ జాబితా నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని తన చాంబర్లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌తో కలిసి వెంకటాపురం గ్రామ రైతులకు ఈ ఉత్తర్వులు అందజేశారు. గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం వెంకటాపురం గ్రామం ఇనాం గ్రామంగా రికార్డులలో నమోదైవుంది. ఆ గ్రామంలో 489.44 ఎకరాలు భూమి ఇనాం రద్దు చట్టం ప్రకారం పరిష్కారం అయిందా లేదా అనే విషయమై రికార్డులు లభ్యం కాక సుమారు 60 సంవత్సరాలుగా ఈ సమస్య అపరిష్కృతంగా ఉండిపోయింది. వెంకటాపురం గ్రామంలోని భూములను సమీపంలోని చిరివాడ, గారపాడు గ్రామాల ప్రజలు సాగు చేసుకుంటూ అనేక సంవత్సరాలుగా సుమారు 400 మంది రైతులు జీవన భృతి పొందుతున్నారు. 2018లో ఈ భూమిని సెక్షన్ 22 ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడంతో ఆ గ్రామంలో భూములు కలిగిన రైతులు అనేక ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ అభ్యర్థన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం కూడా దీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును ఆదేశించింది. దీంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ భూమి రికార్డులను కలెక్టరేట్లోని రికార్డు గదులు, బాపులపాడు మండల కార్యాలయంలోని రికార్డు గదులతో పాటు మంగళగిరిలోని రాష్ట్ర పురాతన రికార్డులు భద్రపరచు కార్యాలయంలో కూడా వెతకాలని రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆ మేరకు రెవెన్యూ అధికారులు సిబ్బంది శ్రమించి అన్ని రికార్డులు పరిశీలించారు. ఆ గ్రామం పూర్వమే పరిష్కారం అయినట్లు అన్ని రికార్డులలో పట్టా భూమిగా నమోదు కాబడిందని తేలింది. 1928 సంవత్సరానికి సంబంధించిన భూమి కొలతల రికార్డు కూడా లభ్యమయ్యింది. 1972- 73 సంవత్సరాల అడంగల్లు ఒరిజినల్ బాపులపాడు కార్యాలయం రికార్డు గదిలో లభ్యమయింది. ఆ రికార్డులన్నీ పరిశీలించి ఆ భూమిని సెక్షన్ 22 ఏ జాబితా నుండి తొలగించేందు కోసం తనకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులకు సూచించారు. ఆ మేరకు గుడివాడ రెవెన్యూ డివిజనల్ అధికారి పద్మావతి సమర్పించిన నివేదికను పరిశీలించి జిల్లా కలెక్టర్ రాజాబాబు గురువారం వెంకటాపురం గ్రామానికి సంబంధించి పట్టా భూమి మొత్తం సెక్షన్ 22 ఏ జాబితా నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 27.17 ఎకరాల ప్రభుత్వ భూమిని సెక్షన్ 22 ఏ జాబితాలో కొనసాగిస్తూ కూడా ఉత్తర్వులు జారీ చేశారు. తాజా ఉత్తర్వులతో సుమారు 400 మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. వారు పట్టాదారు పాస్ పుస్తకాలు, బ్యాంకు రుణాలు ప్రభుత్వ పథకాలు పొందేందుకు అన్ని విధాల అవకాశం లభించింది. ఈ సందర్భంగా ఆ గ్రామ రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్, శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

రెండు రోజుల్లో మరమ్మతులు ప్రారంభించాలి

పిఆర్ ఎఇకి ఎంపిడిఒ ఆదేశం

ప్రజాశక్తి-ఘంటసాల

శ్రీకాకుళం గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహంలో మరమ్మతు పనులను రెండు రోజుల్లో ప్రారంభించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వి.సుబ్బారావు పిఆర్ ఎఇ నాగేశ్వరరావును ఆదేశించారు. ఈ



నేపథ్యంలో సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహాన్ని ఆయన పిఆర్ ఎఇతో కలసి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. వసతిగృహంలో కుంగిన ఫ్లోరింగ్, మరమ్మతు చేపట్టాల్సిన ప్రాంతాన్ని పరిశీలించారు. సోమవారంలోగా మరమ్మతు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పేద విద్యార్థులు వసతిగృహంలో ఉంటారని, వారికి సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్ జ్ఞాన సుందరి కూడా ఉన్నారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల వినతి

ప్రజాశక్తి-గన్నవరం

రాగి జావ నిర్వహణ, 9,10 తరగతుల పిల్లల వంట కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ శుక్రవారం వంట ఏజెన్సీ కార్మికులు ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం కార్యదర్శి సమ్మక్క మాట్లాడుతూ మెనూ ఛార్జీల పెంపు, కనీస వేతనం, గుర్తింపు కార్డులు, గ్యాస్ సరఫరా పథకం అమలుకు ముందస్తు నగదు వంటి సమస్యలు ప్రభుత్వంతో చర్చించాలని కోరుతున్నట్లు తెలిపారు. తాము పథకం అమలు నాటి నుండి నిర్వాహకులుగా పని చేస్తున్నామన్నారు. ప్రభుత్వం మారినా సమస్యలు మాత్రం మారలేదన్నారు. ఇప్పటికే పలుసార్లు వినతి పత్రాలు ఇచ్చామని ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కొత్త మెనూ విధానంతో పాటు ఖర్చులు పెరిగాయని వాటికి అనుగుణంగా బడ్జెట్ పెంచడంతోపాటు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

శ్మశానానికి స్థలం కేటాయింపు

ఉయ్యూరు : జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు ఉయ్యూరు మండలం గండిగుంట గ్రామశివారు ఆనందపురం దళితవాడ శ్మశానభూమి నిమిత్తం సర్వే నెం. 926లోని 23 సెంట్ల భూమిని ఉయ్యూరు తహశీల్దారు కె.మస్తాన్ ఆధ్వర్యంలో మండల సర్వేయర్ మధుసూదనరావు, వి.ఆర్.ఓ. ఈడే జలచంద్ సర్వే చేసి గ్రామసర్పంచ్ గెత్తం అనుపమ, గండిగుంట గ్రామపంచాయతీ కార్యదర్శి రాజారావులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గెత్తం విజయకుమార్, ఆనందపురం ఎంపిటిసి 2 బందెల శ్రీనివాసరావు, పంచాయతీ వార్డు మెంబరు బేతపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి జోక్యంతో గత 100 సంవత్సరాలుగా శ్మశానభూమి లేని ఆనందపురం దళితవాడకు శ్మశానభూమి ఏర్పడింది. శ్మశాన భూములు లేని దళితవాడలకు 50 సెంట్ల భూమిని సేకరించి ఇవ్వాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి గతేడాది సెప్టెంబర్ 17న ఇచ్చిన ఆదేశాల మేరకు కలెక్టర్ శ్మశానభూమి కేటాయించటానికి ఉత్తర్వులు జారీచేశారు. సమస్య పరిష్కారానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు దళితులు కృతజ్ఞతలు తెలిపారు.



స్థలాన్ని సర్వే చేస్తున్న అధికారులు

ఉపాధి పనులు కల్పించాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

జాబ్‌కార్డు ఉన్న ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని సిపిఎం నాయకుడు బి.వి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గుడ్లవల్లేరు మండలంలోని శేరి కల్వపూడి గ్రామంలో నూతన గ్రామ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా కొల్లూరి పైడియ్య, కార్యదర్శిగా కాటూరి రామచంద్ర రావు(జయరాజ్), సభ్యులుగా గోగులమూడి ప్రభాకర్, కాటూరి సరోజిని, కాటూరి



అనూష, కాటూరి రాజ్యం కొల్లూరి వెంకటేశ్వరరావు(బ్రహ్మం)లను ఎన్నుకున్నారు. అనంతరం బి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలోని ఎండబెట్టిన మంచి నీటి పంపుల చెరువుని ఉపాధి పనుల ద్వారా తవ్వించాలన్నారు. ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. జాబ్ కార్డ్ ఉన్న వారందరికీ పని చూపించాలనీ, పని కల్పించలేని రోజుల్లో నిరుద్యోగ భృతి ఇవ్వాలనీ, మేట్లకు రూ.10 వేలు పారితోషికం, కూలీ రూ.500, ప్రతి మనిషికి 100 రోజుల పని కల్పించాలని తీర్మానించారు.

ఆర్ఒ ప్లాంట్ మూత

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం పంచాయతీ కార్యాలయంలోని ఆర్ఒ ప్లాంట్ మూతపడడంతో మంచినీటికి జనాలు ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ పరిధిలోని వాటర్ ప్లాంట్ సుమారు రెండు వారాలుగా పనిచేయడం లేదు. ఈ ప్లాంట్ పై గ్రామస్తులు అధిక సంఖ్యలో ఆధార పడ్డారు. ప్రస్తుతం ఈ వాటర్ ప్లాంట్ పనిచేయకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. ఇదే అదునుగా భావించి బయట మార్కెట్లో వాటర్‌ను అధిక మొత్తంలో అమ్ముతున్నారు. పంచాయతీ అధికారులు ప్లాంట్‌కి మరమ్మతులు ఎందుకు చేయించటం లేదో, తెలియక గ్రామస్తులకు అర్థం కాక తల పట్టుకుంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఖాజీ పోస్ట్ నియామకంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ఖాజీ పోస్ట్ నియామకంపై ముస్లిం మైనార్టీ జిల్లా అధికారిణి సంసున్నీసా మండలంలోని కవుతరం ఒకటో వార్డు మసీదు వద్ద సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఖాజీ పోస్టును మండలాల వారీగా ఆయా మసీదులలో పనిచేస్తున్న గురువులకు కేటాయిస్తారు. గుడ్లవల్లేరు మండలంలో సంబంధించి ఖాజీ పోస్టుకు మచిలీపట్నం నుండి అర్హత లేకుండా పోస్టుకు ఒకరు దరఖాస్తు చేసుకున్నట్లు తెలుసుకున్న మండల ముస్లిం పెద్దలు తమ మండలం వారికి కేటాయించాలని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేయటానికి ముస్లిం మైనార్టీ జిల్లా అధికారిని మండలంలోని గురువులు, మత పెద్దలతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సేకరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన వారికి ఈ పోస్టును మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

వ్యాయామంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

బాపులపాడు మండలంలోని ఎంపిపిఎస్ వీరవల్లి మెయిన్ పాఠశాలలోని నాన్ భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ క్యాంపును శు క్రవారం నిర్వహించారు. వైద్యులు శ్యాం ప్రసాద్ విద్యార్థులకు ప్రతిరోజూ ఇంటి వద్ద కూడా వ్యాయామం చేయించడం వల్ల ఎక్కువ ప్రయోజనం కనబడుతుందన్నారు. ఎంఇఒ బి.సురేష్ కుమార్ సందర్శించి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రతి శుక్రవారం క్యాంప్ నిర్వహిస్తామని ఐఇఆర్‌పి ఉపాధ్యాయులు కె.సుశీల, జె.నాగమణి తెలిపారు.

శాకాంబరి ఉత్సవాలు

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ రూరల్ మండలంలోని చినఎరుకపాడులోని శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో శాకాంబరీ ఉత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీమహాలక్ష్మి అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవస్థాన మేనేజింగ్ ట్రస్ట్ బొప్పుడి సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. మేనేజింగ్ ట్రస్టీలు డాక్టర్ సుగుణ, పొట్లూరి శ్రీనివాస్, వెంకటనాగ ఆదిలక్ష్మి, సూర్యప్రకాశరావు, వేద పండితులు శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.

పచ్చిమేత ప్రాముఖ్యతను గుర్తించాలి : దివాకర్

ప్రజాశక్తి - మొవ్వ

పశు పోషణలో పచ్చిమేత ప్రాముఖ్యతను గుర్తించి సరిపడా పచ్చిగ్రాసాన్ని పశువులకు అందించడం ద్వారా అధిక పాలదిగుబడితో పాటు పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించొచ్చునని జిల్లా పశుసంవర్థక శాఖాధికారి ఎంఎస్‌వి దివాకర్ తెలిపారు. స్థానిక పశు వైద్యశాల ఆవరణలో పశుగ్రాస వారోత్సావాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ దివాకర్ మాట్లాడుతూ పశు యాజమాన్యంలో పచ్చిమేత వినియోగంతో కలిగే ఉపయోగాలపై పోషకులకు అవగాహన




కల్పించారు. తొలకరిలో ఏక వార్షిక రకాలను పదిసెంట్ల విస్తీర్ణంలో జల్లుకుంటే మూడు పశువులకు పది కోతలలో పదిహేను టన్నుల దిగుబడి పొందొచ్చునన్నారు. 75శాతం సబ్సిడీపై ఐదు కిలోల విత్తన కిట్లను పశుపోషకులకు పంపిణీ చేశారు. ఈ నెల 14 వరకు జిల్లాలోని 25 మండలాల్లో వారోత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పశు పోషకులు వినియోగించుకోవాలని డాక్టర్ దివాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సజన్ , మనోజ్ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ఆర్ టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ధూళిపూడి

ప్రజాశక్తి-పెదపారుపూడి

వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పెదపారుపూడి మండలంలోని వెంట్రప్రగడ శివారు శివాపురం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ధూళిపూడి శివశంకర్‌ను తాడేపల్లి వైఎస్సార్ కేంద్ర కార్యాలయంలో విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ



సందర్భంగా శివ శంకర్ మాట్లాడుతూ విద్యా పరంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు మేలు జరిగేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంచి చేయటానికి ప్రయత్నం చేస్తానన్నారు. వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర నాయకత్వం ధూళిపూడి శివశంకర్‌ను ఎంతో నమ్మకంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందుకు గుమ్మడి రవిబాబు ధన్యవాదాలు తెలిపారు.

తక్కువ ధరకు కూరగాయలు

- మార్కెటింగ్‌శాఖ అధికారులతో జెసి డాక్టర్ సంపత్‌కుమార్



ప్రజాశక్తి-విజయవాడ : రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను తక్కువ ధరకే అందించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ ఎస్టేట్ అధికారులను ఆదేశించారు. రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు అందిస్తున్న సేవలపై శుక్రవారం నగరంలోని జాయింట్ కలెక్టర్ కార్యాలయ ఛాంబర్‌లో మార్కెటింగ్, ఎస్టేట్ అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సదర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నగరంలలోని 8 రైతు జజార్లతో పాటు జిల్లాలోని 14 రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు, నిత్యావసర వస్తువులను అందిస్తున్నామన్నారు. రైతుబజార్లలో దళారీ వ్యవస్థను సహించేది లేదని ఆయన అన్నారు. రైతు బజార్లలో వినియోగదారులకు త్రాగునీరు, టాయిలెట్లవంటి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా వాహనాల పార్కింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ద చూపాలన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు బయటకు వెళ్ళే విధంగా చూడాలని, చెత్తను ఎప్పటికప్పుడు తరలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లన్నారు. బహిరంగ మార్కెట్లలో టమాట ధరలు 1కిలో రూ. 100కిపైగా ధర ఉన్నందున వినియోగదారులకు తక్కువ ధరకే రైతు బజార్ల ద్వారా 1కిలో 50 రూపాయలకే సబ్సిడీ పై అందిస్తున్న అమ్మకాలపై ఎటువంటి ఫిర్యాధులు రానీయరాదన్నారు. ప్రభుత్వం మదనపల్లి, పలమనేరు ప్రాంతాల నుండి కిలో 100 రూపాయల వరకు కొనుగోలు చేసి తక్కువ ధరకే అందిస్తూ సబ్సిడీని మార్కెటింగ్ శాఖ భరిస్తుందన్నారు. సమావేశంలో మార్కెంటింగ్ శాఖ సహాయ సంచాలకు కె. మంగమ్మ, జిల్లాలోని రైతుబజార్ల ఎస్టేట్ అధికారులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

టెక్ట్స్ పుస్తకాలు, యూనిఫాం అందించాలని ఎస్‌ఎఫ్‌ఐ నిరసన

ప్రజాశక్తి- నందిగామ : జూనియర్ కాలేజీ, పాఠశాలల్లో టెక్ట్స్ బుక్స్, యూనిఫాం విడుదల చేయాలని కోరుతూ నందిగామ రెవిన్యూ ఎఓకి శుక్రవారం ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపి నాయక్ మాట్లాడుతూ సూళ్ల ప్రారంభించి నెలరోజులు దాటుతున్నా ఇంతవరకు పాఠశాలల్లో టెక్ట్స్ బుక్స్ యూనిఫామ్ పంపిణీ చేయలేదన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి టెస్ట్ బుక్స్ యూనిఫామ్ అందజేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న విద్యా దీవెన వసతి దీవెన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎయిడెడ్ విద్యాసంస్థల్లో జీవో నెంబర్ 35ను రద్దుచేసి ఖాళీగా వున్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్ లో ఉన్న నాడు -నేడు పనులు పూర్తి చేయాలని ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేశ్వరరావు, షేక్.హసేన్ నాయకులు పాల్గొన్నారు.



కంటి, కేన్సర్ పిల్లల రక్షణకు

ఎల్‌వి ప్రసాద్ ఐ సంస్థ, ఇండియన్ ఆయిల్ సంస్థ ఒప్పందం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : కంటి కేన్సర్ పిల్లలకు వైద్య సేవలను అందించడానికి ఎల్‌వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో భాగస్వామ్యం చేసుకున్నట్లు ఎల్‌వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డాక్టర్ ప్రశాంత్ గర్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి ఒప్పంద సంతకాలు చేసినట్లు తెలిపారు. కంటి క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కలిగించడంతో పాటు కంటి క్యాన్సర్ ఉన్న పిల్లలకు వైద్య, శస్త్ర చికిత్సలు అందించడం, అలాగే పిల్లలకు పోషకాహార సప్లిమెంట్లను సరఫరా చేసేందుకు ఈభాగస్వామ్యం చేసుకున్నట్లు తెలిపారు. ప్రాణహాని కలిగించే ఈవ్యాధి పట్ల అవగాహన కలిగించడంతో పాటు పేద కుటుంబాల పిల్లలకు ఉచిత చికిత్స అందించడంలో ఇండియన్ ఆయిల్ సంస్థతో భాగ స్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో పలువురు వైద్యులు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు.

సచివాలయాల తనిఖీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణ పరిధిలో 4, 12 వార్డు సచివాలయాలను శుక్రవారం జగనన్న సురక్షలో భాగంగా తనిఖీ చేసినట్లుగా మున్సిపల్ కమిషనర్ సిహెచ్. మల్లేశ్వర రావు తెలిపారు. 12వ సచివాలయ కార్యదర్శులు యూనిఫారం లేకుండా విధులకు హాజరు అయినందులకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కార్యాలయ మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా వాలంటీరు ఒకరు విధులకు గైరుహాజరు అగుతున్నారని వారిని విధుల నుండి తప్పించాలని ఆదేశాలు జారీ చేశారు. 4 మరియు 12 సచివాలయాలలో జగనన్న సురక్ష కార్యక్రమం ఈ నెల11 వ తేదీన నిర్వహిస్తున్నందునా నోడల్ అధికారులకు, సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు టోకెన్ రిజిస్ట్రేషన్, సర్వీస్ రిక్వెస్ట్ లు వేగవంతం చేయాలని పలు సూచనలు చేశారు.

కరెంట్ బిల్లుల భారాలు తగ్గించాలి :సిపిఎం



నిరసన తెలియజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కరెంట్ బిల్లులు భారాలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో 50 డివిజన్ గొల్లపాలెం గట్టులో శుక్రవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి కార్పొరేటర్ బి సత్యబాబు మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు ధరలు పెంచి సామాన్యుల కష్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకుంటున్నాయని తెలిపారు. నెలనెలా చెత్త పన్నులు బలవంతంగా వసూలు చేసే దానిపై చూపే శ్రద్ధ నిత్యవసర వస్తువులు కందిపప్పు, పామాయిల్ నాణ్యమైన బియ్యం ఇచ్చే దాంట్లో చూపించాలని చెప్పారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం జీఎస్టీ పేరుతో ఆహార ధాన్యాల ధరల్ని సామాన్యులకు భారంగా పెంచిందని వంటగ్యాస్ రేట్లు 400 నుండి 1200 కి పెంచింది. పెట్రోలు111 డీజిల్99 ధరలు భారీగా పెంచి ఆదానీ అంబానీ ఆదాయాన్ని ఆకాశం అంతా పెంచుతూ సామాన్య ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల భారాలను నెల నెల పెంచుతూ ప్రజలు కష్టాన్ని దోచుకుంటున్నారు. నాలుగు సంవత్సరాలు గడుస్తున్న నాణ్యమైన బియ్యం లేదు ఇచ్చే పామాయిల్ ఆపారు కందిపప్పు 23 రూపాయలు రేటు పెంచారు, ఇచ్చే కిలో కందిపప్పు కందిపప్పు ఆపారు. టమాట 120 పచ్చిమిర్చి 125 అల్లం 280 బియ్యం కిలోకి పది రూపాయలు పెంపుదల పాల రేట్లు పెంపుదల పెరిగిన ధరల మంటల్లో సామాన్యుడు కాలిపోతున్నారు. ధరలను అదుపు చేయలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలకులు వెంటనే ధరల అదుపుకు చర్యలు తీసుకోవాలి లేనివాళ్ళు పరిపాలించే అర్హతను కోల్పోవాలి. ధరలు తగ్గించే వరకు సిపిఎం ప్రజా పోరాటాలని ముందుకు తీసుకెళ్తుందని అందుకు ప్రజలందరూ పోరాటాలులో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు . ధరల మంటల్లో సామాన్యుల్ని ఇబ్బంది పెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ను గద్దె దించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి వరకు సభ్యులు కే సూరిబాబు నగర కమిటీ సభ్యులు ఈ రాజు డివిజన్ నాయకులు కే నాని సిహెచ్ దుర్గారావు కుమారి బి రమణ కే లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.



చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్‌పై రోడ్డును బాగుచేయండి

- నిరసనలో సిపిఐ నేతల డిమాండ్

ప్రజాశక్తి - భవానీపురం : గోతులతో వున్న చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ ప్రమాదాలకు నిల యంగా మారిందని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం మిల్క్ ప్రాజెక్టు, చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్, సిఎన్‌జి గ్యాస్ బంక్ వద్ద ఫ్లైఓవర్‌పై రోడ్డు నిర్మించి ప్రమాదాలను నివారించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా కోటేశ్వరావు మాట్లాడుతూ రహదారులు సరిగాలేవనే దానికి నిదర్శనం చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ పైన రోడ్డే నిదర్శనమన్నారు. ఈ రోడ్డుపై ప్రయాణించిన అనేక మంది ప్రమాదాల బారిన పడ్డారన్నారున. ఈ ఫ్లై ఓవర్ రోడ్డు ఆర్ అండ్ బి పరిధిలోకి వస్తుందని, అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తుల కోసం నిర్మాణ చర్యలు చేపట్టాలన్నారు. వెంటనే స్పందించి ఫ్లై ఓవర్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోతే పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, తాడి పైడయ్య, పంచదార్ల దుర్గాంబ పాల్గొన్నారు.

క్రిములు, ఇన్ఫెక్షన్ల నివారణకు లైజాల్ ఫీనైల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బ్యాక్టీరియా, వైరస్‌ల నుండి వచ్చే వివిధ రకాలైన వ్యాధులు, ఇన్ఫెక్షన్స్ నుండి రక్షించేందుకు లైజాల్ ఫీనైల్స్ ఎంతో ఉపయోగపడుతుందని సంస్థ రీజనల్ మార్కెటింగ్ హెడ్ సౌరభ్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాలలోనూ ఫ్లోర్‌ను క్లీన్‌గా ఉంచేందుకు లైజాన్ దోహదపడుతుందని తెలియచేశారు. క్రిములను చంపడానికి సాదారణంగా ఇళ్లలో ఉపయోగతించే ఫినైల్‌కు కంటే ఎక్కువగా ప్రభావంతమైనదిగా లైజాల్ ఉపయోగపడుతుందని తెలిపారు. లైజాల్ ఫీనైల్ 99.9 శాతం క్రిములను చంపడంతో పాటుగా, 10 రెట్లు మెరుగైన శుభ్రతను ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ దీనినే ఉపయోగిస్తున్నారని తెలిపారు.

కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-చందర్లపాడు : మండలంలోని చింతలపాడు గ్రామంలో ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి మరియు రూ.15 అంచనా వ్యయంతో చేపట్టనున్న ముస్లిం స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభివద్ధి లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



పోలియో నిర్మూలనలో రోటరీ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - హెల్త్‌యూనివర్శిటీ : పోలియోను నిర్మూలించడంలో రోటరీ సేవలు ప్రశంసనీయమని విజయవాడ 4వ అదనపు డిస్ట్రిక్ట్ జడ్జి తిరుమల వెంకటేశ్వర్లు అన్నారు. గుణదలలోని ఇఎస్ఐ రోడ్డులోని పింగళి వెంకయ్య రోటరీ ప్లాటినం జూబ్లీ సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం 81వ రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ 2023-24 సంవత్సర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జడ్జి తిరుమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోటరీ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలందించడం ముదావహమన్నారు. రోటరీ 3020 డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావు మాట్లాడుతూ ప్రపంచంలోనే మొట్ట మొదటి సేవా సంస్థ రోటరీ అన్నారు. ప్రపంచంలోనే 12 లక్షలపైచిలుకు రోటేరియన్‌లు వారి సమయాన్ని, ధనాన్ని వెచ్చించి అక్షరాస్యత పెంపుదలకు తల్లీ, పిల్లల సంరక్షణకు, సామాజిక అభివృద్ధి, శాంతి స్థాపనకు, త్రాగునీరు, పారిశుధ్య పెంపుదలకు , పర్యావరణ పరిరక్షణకు నిరంతరం రోటరీ సంస్థ కృషి చేస్తుందన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ నూతన అధ్యక్షులు డాక్టర్ కంచర్ల రవికుమార్ మాట్లాడుతూ తాను నూతన బాద్యతలు స్వీకరించినప్పటికీ అనేక సేవా కార్యక్రమాల్లో అందరు సభ్యులను భాగస్వామ్యంతో ముందుకు సాగుతానని అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ సీనియర్ న్యాయవాది కిరణ్ చంటిరాజు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. నూతన అధ్యక్షులుగా డాక్టర్ కంచర్ల రవికుమార్, సెక్రటరీగా ఆర్ఎస్‌వివి రామారావు, కోశాధికారిగా మూల్పూరి రామ్‌గోపాలరావు, వైస్ ప్రెసిడెంట్‌గా బి.సీతా రామిరెడ్డి, జాయింట్ సెక్రటరీగా మానస లక్ష్మీ కంచర్ల, తదితర నూతన కార్యవర్గ సభ్యులు బాద్యతలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.